ప్రజాశక్తి

శనివారం 8 ఫిబ్రవరి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు





# అసలు కంటే అధనమే అధికం

- విద్యుత్ బిల్లుల్లో సర్దుబాటు మోత
- ఒకే బిల్లులో నాలుగు రకాల ఛార్జీలు
- బిల్లు రూ.350.. ఛార్జీలు రూ.398
- అల్లాడుతున్న సామాన్యులు

గుంటూరు నగరంలోని గుజ్జనగుండ్లలో వినియోగదారునికి వచ్చిన బిల్లు



| | | |
|---|---|---|
| DTR Code | | [illegible] |
| METER NO | | 10536452 |
| Meter Seals | | CPA215449. |
| Bill Method | | SL-IrDA |
| CONTRACTED LOAD | | 2.83KW |
| CONNECTED LOAD | | 2.83KW |
| PURPOSE OF SUPPLY | | Domestic |
| CATEGORY DESC | | DOMESTIC (A) |
| CAT:1 | SUB CAT:1 | PH :1 |
| | PRESENT | PREVIOUS |
| MTR STATUS | 01 | 01 |
| KWH | 30301 | 30192 |
| KVAH | 0 | 0 |
| SOLAR | 0 | 0 |
| BILLING PERIOD | Jan 25 - Feb 25 | |
| OLD MTR KWH | | 0 |
| OLD MTR KVAH | | 0 |
| BILLED UNITS | | 109 Kwh/0 Kvah |
| AVERAGE UNITS | | 135 |
| SOLAR EXPORT UNITS | | 0 |
| NET UNITS | | 0 |
| Bill Type | | KWH BILLING |
| Metering Type | | LT SIDE |
| RECORDED M.D : 2.12kVA | | MF :1.00 |
| BILLED M.D :3.00 kVA | | PF :0.00 |
| MIN/ENERGY CHRGS | | 345.00 |
| FIXED CHARGES | | 30.00 |
| CUSTOMER CHARGES | | 45.00 |
| ELECTRICITY DUTY | | 6.54 |
| INTEREST ON ED | | 0.00 |
| SURCHARGE | | 0.00 |
| GRID CHARGES | | 0.00 |
| SHORT FALL | | 0.00 |
| OTHER CHARGES | | 0.00 |
| ADJUSTMENTS | | 0.00 |
| TRUE-UP (31/36) | | 98.01 |
| FPPCA Charges (05/22) | | 96.21 |
| FPPCA Charges (04/23) | | 105.78 |
| FPPCA Charges (12/24) | | 56.80 |
| Loss/Gain (+ / - ) | | -0.34 |
| GOVT SUBSIDY | | 0.00 |
| BILL AMT | | 783.00 |
| ARREARS | | 0.00 |
| TOTAL DUE | | 783.00 |
| AGL Demand | | 0.00 |
| ACD Amount | | 0.00 |

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యుత్ బిల్లుల భారం గత ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలో మరింత పెరిగింది. అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు ఛార్జీలు తగ్గిస్తామని ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలుగా మారాయి. విద్యుత్ రెగ్యులేటరీ అథారిటీ ఇచ్చిన నివేదికకు అనుగుణంగా సర్దుబాటు పేరుతో ఛార్జీల పెంపునకు పచ్చజెండా ఊపడంతో ప్రజలు వినియోగించిన యూనిట్ల వచ్చే అసలు బిల్లు కంటే అదనపు సర్దుబాటు ఛార్జీల భారం తడిసి మోపెడవుతోంది.

తాజాగా గత నాలుగు రోజులుగా గత నెల జనవరి వినియోగానికి సంబంధించిన బిల్లులు వినియోగదారులకు అందుతున్నాయి. మీటర్ రీడింగ్ తీసి అపరేటర్లు ఇస్తున్న బిల్లులను చూసి వినియోగదారులు షాక్ అవుతున్నారు. ఇప్పటికే రెండు పద్ధతుల్లో అమలులో ఉన్న ట్రూ అప్‌తో పాటు కూటమి ప్రభుత్వం మరో మూడు రకాల ఛార్జీలను వినియోగదారులపై మోపింది. దీంతో ప్రతి బిల్లుకు అసల కంటే దాదాపు రూ.100-120 శాతం అదనపు సొమ్ము చెల్లించాల్సి వస్తోంది. గుంటూరు గుజ్జనగుండ్ల సబ్ స్టేషన్ పరిధిలో కె.అనూరాధ అనే వినియోగదారునికి జనవరిలో 109 యూనిట్లు వినియోగించుకోగా వాస్తవ ఛార్జీలు రూ.345గా చూపారు. ఇందుకు ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ.30, కస్టమర్ ఛార్జీలు రూ.45 బిల్లులో చూపారు. ఇవి కాక మూడేళ్లుగా వసూలు చేస్తున్న ట్రూ అప్ ఛార్జీలలో 31వ నెల అదనపు ఛార్జీ (31/36) రూ.98, ఎఫ్‌పిపిసిఎ ఛార్జీ 5/22 నెలకు రూ.96, 4/23 నెలకు రూ.105, 12/24 ఛార్జీ రూ.56 కలిపి మొత్తంగా రూ.783 బిల్లు వచ్చింది. 109 యూనిట్లకు చెల్లించాల్సిన ఛార్జీ రూ. 345 కాగా అన్ని రకాల అదనపు భారం

2లో

# మిర్చి నకిలీ విత్తనాల తయారీ

- సిపిఎం నాయకులతో కలిసి అడ్డుకున్న స్థానికులు
- పలువురు వ్యక్తులు, యంత్రాలు అధికారులకు అప్పగింత

ప్రజాశక్తి - మేడికొండూరు

పేరేచర్ల కొండల చెరువు సమీపంలో మిర్చి నకిలీ విత్తనాలను తయారీని సిపిఎం నాయకులతో కలిసి స్థానికులు శుక్రవారం అడ్డుకున్నారు. యంత్రాలను పంచాయతీ అధికారులకు అప్పగించారు. దీనిపై సిపిఎం నాయకులు ఎస్ఎం సాధిక్ వివరాల ప్రకారం.. పేరేచర్ల డొంక ఐస్ ఫ్యాక్టరీ సమీపంలోని స్థానికులు, ముఖ్యంగా పిల్లలు గత వారం రోజుల నుండి మిర్చి కోరుకు ఇబ్బంది పడుతున్నారని, శుక్రవారం కొంతమంది సమీపంలోని కొండల చెరువు వద్దకు వెళ్లి



మిర్చి విత్తనాల నిల్వలు

పరిశీలించగా మిర్చి విత్తన తయారీ సామగ్రిని గమనించారు.

2లో



ప్రజా సంఘాల నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల నాయకులతో వచ్చి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారధి, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు శ్రావణ్‌కుమార్, నక్కా ఆనంద్‌బాబు, గళ్లా మాధవి, నసీర్ అహ్మద్, కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డి, కామినేని శ్రీనివాస్, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జి.వి.ఆంజనే యులు, భాష్యం



నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందచేస్తున్న అభ్యర్థి ఆలపాటి, మంత్రులు, ఎమ్మెల్యేలు

2లో

వేధింపులు తాళలేక

# బాలిక ఆత్మహత్యాత్నం..

## తండ్రికి గుండెపోటు

# నిందితుడు అరెస్టు

-2 లో



పోలీసుల వెనుక ముసుగులో నిందితుడు

# మండలిలో ప్రజల గొంతుకయ్యాం..

- అన్ని రంగాల ప్రజలు, కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి
- ఉద్యోగులు, నిరుద్యోగులను నిరాశపర్చిన కూటమి ప్రభుత్వం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థుల విజయానికి ప్రజాసంఘాలన్నీ ఏకతాటిపైకి రావాలి : కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సమస్యలను నిశితంగా పరిశీలించి, పరిష్కారంపై స్పష్టమైన అవగాహన, నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లే పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు కోసం అన్ని ప్రజా సంఘాలు ఏకతాటిపైకి రావాలని ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోకవర్గం ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా, ఉద్యమ సంఘాలు బలపరిచిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్నాడు జిల్లా

2లో

# కెఎస్ లక్ష్మణరావు గెలుపు ప్రజల గెలుపు

- 10న నామినేషన్‌కు భారీగా తరలి రండి
- ప్రజా సంఘాల పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మండలిలోని, బయటా నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వివిధ ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రజా సంఘాల సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలపై మండలిలో ప్రస్తావించి, వాటి పరిష్కారికి కృషి చేసే అభ్యర్థి లక్ష్మణరావు అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లు, నిరుద్యోగ, కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రజాసంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలితోపాటు, స్థానిక

2లో



సమావేశంలో మాట్లాడుతున్న నేతాజి

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్ దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రవీణ్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు దేగల ప్రభాకర్, మన్నవ మోహన్‌కృష్ణ పాల్గొన్నారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని, ఆయన విజయం తథ్యమని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టటం ద్వారా 33 నియోజకవర్గాల పరిధిలో సమస్యలపై కృషి చేయటానికి అవకాశం వచ్చిందని, గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తానని చెప్పారు. ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తానన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు 11 మంది నామినేషన్

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు శుక్రవారం 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కంచికచర్లకు చెందిన కందుల వెంకటరావు, గుంటూరు బ్రాడీపేటకు చెందిన చుండూరు సత్యనాల సుందర రామశర్మ, టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, లగడపాటి వేణుగోపాల్, విజయవాడకు చెందిన అనిల్‌కుమార్ జాలాది, ఎన్‌టిఆర్ జిల్లా భీమవరంకు చెందిన జూపూడి శ్యామప్రసాద్, రేపుడికి చెందిన ఎంరెడ్డి శివారెడ్డి, గుంటూరు నెహ్రూ నగర్‌కు చెందిన మంత్రి బాలకృష్ణ, తుళ్లూరుకు చెందిన మేరిగ మోహన్ రావు, గుండ్లపాలెంకు చెందిన ఎం.చంద్రశేఖర్, విజయవాడకు చెందిన గంటా మమత నామినేషన్లు వేశారు. దీంతో ఇప్పటి వరకూ మొత్తం 19 మంది నామినేషన్ దాఖలు చేశారు.

## విభేదాలను రెచ్చగొట్టేందుకు జగన్ యత్నం

**ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జివి రెడ్డి**

ప్రజాశక్తి - మాచర్ల

గత ఎన్నికల్లో వైసిపి ఈవిఎంల పనితీరుపై ఆరోపణలు చేసిందని, ప్రస్తుతం క్రిష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి ఎన్నికలు బ్యాలెట్ రూపంలో జరుగుతుంటే వైసిపి పార్టీ ఎందుకు పోటీ నుండి పారిపోయారని ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ జివి రెడ్డి ప్రశ్నించారు. ఇందుకు వైసిపి పార్టీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మాచర్ల నెహ్రూనగర్‌లోని టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. త్వరలో జరగనున్న క్రిష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా పాతాళానికి తొక్కారని తెలిపారు. జగన్ పనితీరు వలన రాష్ట్రం తాము ఊహించిన దాని కంటే వంద రెట్లు నాశనం అయినట్లు వివరించారు. ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో హామీల అమలు కొంచెం జాప్యం కావచ్చు కాని అమలు చేయమని మాత్రం తాము చెప్పటం లేదన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, జూలకంటి అక్కిరెడ్డి, పంగులూరు ఆంజయ్య, వై కేశవరెడ్డి, కంభంపాటి అనిల్‌కుమార్, కజ్జం సైదయ్య, పులి హరి, బూసా రామాంజనేయులు, మున్నా రాంబాబు, సంభోజు వేణు, కొమెర శివ తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్యాత్నం..

**తండ్రికి గుండెపోటు - నిందితుడు అరెస్టు**

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

బాలికపై కన్నేసిన దుర్మార్గుడు కొన్ని రోజులుగా వెంటపడి వేధించడంతోపాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. చివరికి బాలిక ఫొటోను మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన ఫొటోలను బాలిక సెల్‌ఫోన్‌కు పంపి, వాటిని సోషల్ మీడియాలో పెడతానని బెదిరింపులకు దిగాడు. ఈ కేసులో నిందితుణ్ణి అరెస్టు చేసిన పోలీసులు వివరాలను మంగళగిరి రూరల్ పోలీస్ సర్కిల్ శుక్రవారం వెల్లడించారు. రూరల్ సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ కథనం ప్రకారం..మంగళగిరి మండలం ఎర్రబాలెంలోని ఓ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. బాలిక తల్లిదండ్రులు కుటుంబీకులు హైదరాబాద్ వెళ్లా వారి ఇంటి ముందున్న వ్యర్థాలను తొలగించే పని నిమిత్తం పారిశుధ్య కార్మికుని కోసం ఫోన్ నంబర్‌ను ఇంటి ముందు రాశారు. నవులూరుకు చెందిన, ప్రస్తుతం ఎర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉంటున్న బాషా ఆ నంబర్‌ను సేకరించి తొలుత బాలిక తల్లితో తర్వాత బాలికను బెదిరించాడు. 10 రోజుల నుంచి బాలిక వెంటపడి బెదిరిస్తూనే ఉన్నాడు. లేచిపోదామని వేధించేవాడు. బాలిక ఫోటోలోని తల భాగాన్ని నగ్న చిత్రలకు మార్ఫింగ్ చేసి వాటిని బాలిక సెల్‌ఫోన్‌కు పంపించేవాడు. ఈ వేధింపులను తట్టుకోలని బాలిక ఆత్మహత్యాయత్నం చేయగా ఇది తెలిసిన తండ్రికి గుండెపోటు వచ్చింది. దీనిపై తల్లిదండ్రుల ఫిర్యాదుతో రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుణ్ణి శుక్రవారం అరెస్టు చేసి మంగళగిరి కోర్టులో హాజరపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

## మండలిలో ప్రజల గొంతుకయ్యాం..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమైన నరసరావుపేట పట్టణానికి శుక్రవారం వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 27న పోలింగ్ ఉంటుందని, తాను 10వ తేదీన (సోమవారం) నామినేషన్ దాఖలు చేస్తానని చెప్పారు. గుంటూరులో నామినేషన్ దాఖలుకు పట్టభద్రులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. 2007లో శాసన మండలి పునరుద్ధరణ అనంతరం 14 మంది ఎమ్మెల్సీలం గెలుపొందామని, పిడిఎఫ్‌గా ఎర్పడి అనేక సమస్యలపై ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందజేసి పరిష్కారానికి కృషి చేశామని చెప్పారు. 18 ఏళ్లుగా ప్రజా, కార్మిక, కర్షక, ఉద్యోగుల పక్షాన నిలిచి నిబద్ధతగా, నీతి-నిజాయితీతో, రాజ్యాంగ విలువలకు కట్టుబడి పని చేశామని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులు, అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, రైతులు కోసం, సాగు, తాగు నీటి సమస్యల పరిష్కారానికి మండలిలో గళం విప్పామని, అనేక ఉద్యమాలకు మద్దతు తెలపడంతోపాటు ప్రత్యక్షంగానూ పాల్గొన్నామని తెలిపారు. పల్నాడు జిల్లాలో వరికపూడిశెల ఆవశ్యకతను, విద్యారంగం బలోపేతానికి ప్రతిపాదనలపై మండలిలో మాట్లాడామన్నారు. ప్రజలకు అనేక ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో ఏమీ చేయని కారణంగా ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. 12వ వేతన సంఘం వేస్తారని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించి బకాయి ఉన్న రూ.22 వేల కోట్లలో కొంతైనా చెల్లిస్తారని ఆశపడినా భంగపడ్డారన్నారు. సిఎం చంద్రబాబు తొలి సంతకం డిఎస్‌సిపై చేసి 16,347 పోస్టులు భర్తీ చేస్తామని నవంబర్ 6 లోగా డిఎస్‌సి ప్రకటిస్తామని హామీ ఇంకా అమలు చేయలేదన్నారు. జీవో 117ను రద్దు చేస్తామని చెబుతూనే కొనసాగిస్తున్నారని, ప్రత్యామ్నాయంగా ఇంకొన్ని ప్రతిపాదనలు చేయగా అవి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేలా ఉన్నాయని విమర్శించారు. ఆయా సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ప్రశ్నించే పిడిఎఫ్ అభ్యర్థులను మండలికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గద్దె చలమయ్య, ముజఫర్ అహ్మద్, కట్టా కోటేశ్వరరావు, డి.శివకుమారి, ఎస్.ఆంజనేయులు నాయక్, సిలార్ మసూద్ పాల్గొన్నారు.

## కెఎస్ లక్ష్మణరావు గెలుపు ప్రజల గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలైన జిఎంసి, జెడ్పీ ఇతర వేదికలలోనూ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనుల్లు, ఇళ్ల స్థలాలు, కౌలు రైతుల సమస్యలు ఇలా అనేక సమస్యలపై గళమెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారన్నారు. నిరుద్యోగ సమస్యలు, స్కీమ్ వర్కర్స్ సమస్యలు, జిల్లా, రాష్ట్ర అభివృద్ధి గురించి స్పష్టమైన అవగాహనతో మాట్లాడతారన్నారు. రాజ్యాంగ లక్ష్యాలకు కట్టుబడి నిజాయితీతో, నిబద్ధతతో పనిచేసే అభ్యర్థి అని అన్నారు. ప్రభుత్వం ఎమ్మెల్సీలకు హైదరాబాద్‌లో ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పుడు మాకు అవసరం లేదని, పేదలకు ఇవ్వండని తిరస్కరించిన ఆదర్శనీయులు పిడిఎఫ్ ప్రజాప్రతినిధులు అని కొనియాడారు. కెఎస్ లక్ష్మణరావు గెలుపు ప్రజల గెలుపని అన్నారు. ఈనెల 10వ తేదీన ఉదయం 10గంటలకు గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభ, అనంతరం కలెక్టర్ ఆఫీసు వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేస్తారని, ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్.ఎ.చిష్తీ, ఐద్వా నాయకులు ఎ.కళ్యాణి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.కృష్ణకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎమ్.కిరణ్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఎస్.పద్మ పాల్గొన్నారు.

## మిర్చి నకిలీ విత్తనాల తయారీ

(మొదటి పేజీ తరువాయి)



పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న స్థానికులు, సిపిఎం నాయకులు

ఆ ప్రాంతంలో ఏడు పాయింట్లు ఉండగా రెండు పాయింట్లలోని వ్యక్తులను, మిర్చి గోతాలు తెచ్చిన లారీలను పంచాయతీ అధికారులకు అప్పగించారు. విత్తనాల తయారీ ప్రాంతాన్ని పంచాయతీ గుమస్తా ఉస్మాన్ పరిశీలించారు. సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. రెండేళ్ల క్రితం కూడా ఇదే తరహాలో విత్తన తయారీదార్లను పంచాయతీ కార్యదర్శికి అప్పగించామని సిపిఎం నాయకులు ఎస్ఎం సాధిక్ తెలిపారు. అయితే ఇప్పుడు మళ్లీ అక్రమ వ్యాపారం ప్రారంభించారని, దీనిపై అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యాలయం ఎదుట కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యక్రమంలో గంజి రామిరెడ్డి, పివి నారాయణ, చాగంటి సంజీవరెడ్డి, బయ్యపురెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి, రాములమ్మ, ఎస్.నాగేంద్రం, పి.లక్ష్మి, విజయం, రెడ్డెం పద్మ, చేరెడ్డి పద్మ, ధనుష్, పి.వెంకట్ రెడ్డి, గోపి పాల్గొన్నారు.

# అసలు కంటే అ'ధన'మే అధికం

(మొదటి పేజీ తరువాయి)

కలిపి రూ.398 అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ఇలా ప్రతి సామాన్య వినియోగదారుడికి కనీసం ప్రతినెలా రూ.200-రూ.500 వరకు అదనపు భారం తప్పడంలేదు. ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ.30, కస్టమర్ ఛార్జీలు రూ.45 ఏళ్ల తరబడి కొనసాగుతున్నా అదనపు ఛార్జీలు మాత్రం నాలుగేళ్లుగా కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఒక రకం ట్రూ అప్ వసూలు చేయగా ప్రస్తుత ప్రభుత్వంలో మరో మూడు రకాల ఎఫ్‌పిపిసిఎ ఛార్జీల రూపంలో భారీగా భారం మోపుతున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 18 లక్షల మంది వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం పడుతోంది. వైసిపి హయాంలో ట్రూ అప్ ఛార్జీలతో పాటు అదనపు సర్దుబాటు ఛార్జీల వసూలును తప్పుపట్టిన నేతలే ఇప్పుడు విద్యుత్ పంపిణీ సంస్థలిచ్చిన నివేదికను యథాతథంగా అమలు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ రంగ సంస్థలకు వచ్చే నష్టాలను ప్రభుత్వమే భరించేది. కానీ నాలుగేళ్లుగా ప్రజలపై నేరుగా భారం మోపడం ప్రారంభించారు. దీనికి ముగింపు ఎప్పుడో తెలియక అదనపు భారం చెల్లించేందుకు వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## నిజాయితీ, క్రమశిక్షణ అవసరం : ఎస్‌పి

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలనతో కూడిన విధినిర్వహణతో పోలీస్ శాఖ కీర్తిని ఇనుమడింప చేస్తాయని జిల్లా ఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. గుంటూరు జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం పోలీసు సిబ్బందితో పేరేడ్ నిర్వహించారు. అదనపు ఎస్‌పి హనుమంతు, డిఎస్‌పి ఏడు కొండల రెడ్డి, ఆధ్వర్యంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి పరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. పోలీస్ పరేడ్ కార్యక్రమానికి హాజరైన పోలీస్ సిబ్బందికి విధి నిర్వహణ సమయంలో పాటించవలసిన నియమాలు, ప్రజలతో వ్యవహరించవలసిన విధానం, బాధితులలో ధైర్యం నింపేందుకు నిజాయితీగా వ్యవహరించే వ్యక్తి బలమైన నైతిక స్వభావాన్ని ప్రదర్శిస్తాడని ఎస్‌పి తెలిపారు. కావున పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఎటువంటి అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా విధులు నిర్వహించాలని, తద్వారా సమాజంలో పోలీస్ యూనిఫాం గౌరవాన్ని పెంచాలని సూచిస్తున్నామన్నారు. ఎవరైనా ఏదైనా అవినీతి కార్యకలాపాలకు పాల్పడితే శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిఎస్‌పిలు అరవింద్, రమేష్, సుబ్బారావు, ఏడుకొండల రెడ్డి పాల్గొన్నారు.



క్రీడాకారులకు చెక్కు అందిస్తున్న నరసింహారెడ్డి

## క్రీడా ఉద్యోగులకు నగదు ప్రోత్సాహకం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఈ నెల 11 నుంచి మూడు రోజులపాటు హైదరాబాద్‌లో జరగనున్న సెంట్రల్ రెవెన్యూ ఆఫీసర్స్ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్‌కు గుంటూరు సెంట్రల్ జి.ఎస్.టి డిపార్ట్మెంట్ నుండి ఐదుగురు ఉద్యోగులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం కన్న వారితోటలోని జి ఎస్.టి భవన్ లో జరిగిన కార్యక్రమంలో కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి క్రీడా ఉద్యోగులను అభినందించటంతో పాటు, ఒక్కొక్కరికి ఐదు వేలు చొప్పున నగదు ప్రోత్సాహన్ని అందించారు. ఉద్యోగులు క్రీడలలో మరింత రాణించి, పతకాలు సాధించాలని కమిషనర్ ఆకాంక్షించారు. స్పోర్ట్స్ మీట్‌కు ఎంపికైన ఉద్యోగులు కాకర్ల శ్రీనివాస్, శాఖమూరి శ్రీనివాస్, పి.వెంకటాచలం, పి.వెంకటేశ్వర్లు, బిల్లా ప్రశాంత్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ (స్పోర్ట్స్ ఆఫీసర్) ఎం.నాగరాజు, సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, సి.హెచ్.ఈశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐ.ఆర్.ఎస్ అధికారి వివాహానికి ఉన్నతాధికారులు

గుంటూరుకు చెందిన ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ అధికారి శివకృష్ణ వివాహం స్థానిక మల్లారెడ్డి నగర్‌లోని మెట్టు అంజిరెడ్డి కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం ఘనంగా జరిగింది. శివకృష్ణ విశాఖపట్నం లోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ జి.ఎస్.టి ఇంటెలిజెన్స్ జోనల్ కార్యాలయం లో జాయింట్ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. శివకృష్ణ భాగస్వామి జాహ్నవి గుంటూరులో డాక్టర్‌గా పనిచేస్తున్నారు. వీరి వివాహానికి కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డితో పాటు స్థానిక అధికారులు, రాష్ట్రంలో పనిచేస్తున్న పలువురు సివిల్ సర్వీసెస్ అధికారులు,ఇతర రాష్ట్రాల్లోని ఐ.ఆర్.ఎస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఆర్టీసీ బస్సు బీభత్సం : ఇద్దరి దుర్మరణం



**ప్రజాశక్తి - రాజుపాలెం**
ఆర్టీసీ బస్సు అతివేగంతో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలను, రెండు కారులను ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. నలుగురు తీవ్రగాయాలపాలయ్యారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోటనేమాలిపురికి చెందిన దేవిరెడ్డి శ్రీనివాస రెడ్డి(45), సానికొమ్ము సుబ్బారెడ్డి(46) ద్విచక్ర వాహనంపై క్రోసూరు మండలం పిసపాడు గ్రామానికి వివాహానికి వెళ్తున్నారు. రెడ్డిగూడెం గ్రామం చేరే సరికి మాచర్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి ఢీకొంది. దీంతో తీవ్రగాయాలపాలైన వారు.. అక్కడికక్కడే మృతి చెందారు. ఎదురుగా వస్తున్న రెండు కార్లను, మరో ద్విచక్రవాహనాన్ని బస్సు ఢీకొంది. దీంతో మరో నలుగురికి గాయాలయ్యాయి. రాజుపాలెం ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

---

**జనరల్ నోటీసు**
**మహారాజశ్రీ గురజాల సివిల్ (సీనియర్ డివిజన్) జడ్జి వారి కోర్టులో**
**ఐ. పి నెంబర్ :60/2024**

బిట్వీన్:
ఏలూరి సురేష్ బాబు ...పిటిషనర్
అండ్
1) పాల్చూరి ఆంజనేయులు, 2) యెక్కల రవి బాబు, 3) అనంత వెంకటేశ్వర్లు, 4) అమర సుశీల, 5) ఏలూరి సాయి కుమార్, 6)ఏలూరి శివనాగసతీష్ కుమార్, 7) ఏలూరి సందీప్ కుమార్, 8) యెక్కల అనపూర్ణ, 9) పీసల రాజేష్ కుమార్, 10) మన్యం సురేందర్, 11) వెంకటేశ్వర్లు కొత్త, 12)సిహెచ్ సత్యనారాయణ, 13) ఎ.ప్రభాకరరావు, 14) రెడ్డి ప్రసాదరావు, 15) చీతిరాల విజయలక్ష్మి, 16) గోపవరపు రాజేష్, 17) గోపవరపు శ్రీనివాసరావు, 18) ఆతుకూరి సత్యనారాయణ, 19) ఉడాత జగదీష్, 20) మాకేనా శ్రీనివాసరావు, 21) ఏలూరి సుబ్బారావు, 22) ది ఆఫీషియల్ రిసీవర్, గుంటూరు
...... రెస్పాండెంట్స్

పై నెంబర్ ఐ.పి.ని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్ డిక్లేర్ చేయమని కొరుచూ దాఖలు చేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నచో తెలుపుకొనవలసినదిగా కొరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.21-02-2025కి వాయిదా వేసినారు.సదరు వాయిదా రోజు ఉ.గం.10-30 ని. లకు స్వయంగా గాని, లేక లాయర్ గారి ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవాలని ఉన్నది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

**జక్కా అనీల్ కుమార్,**
**పిటిషనర్ తరపు న్యాయవాది,**
**గురజాల, పల్నాడు జిల్లా-522 415,**
**సెల్:7660994341**

---

**నోటీసు ప్రకటన**
**మహరాజ శ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**క్రెడిటార్ ఐ.పి నెం. 02/2025**

బిట్విన్:
1. గమిడి జోజమ్మ
2. గమిడి శిరీష
3. గమిడి లూర్దు మేరి .... పిటిషనర్లు

మరియు

1. పొనపల చెన్నమ్మ
2. షేక్ మహబూబ్ సుభాని
3. షేక్ సోహైల్
4. షేక్ రేష్మా
5. ది అఫిషియల్ రిసీవర్, గుంటూరు

..... రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పిలోని పిటిషనర్లు క్రెడిటారు ఐ.పి దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు పిటిషన్ షెడ్యూలు ఆస్థులపై ఎరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ది. 25.02.2025వ తేదిన ఉదయం 10:30 ని|| లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ అద్వకేటు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా కోరడమైనది. లేనియెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షము నందు తీర్మానించ బడును.

**షెడ్యూలు**

**ఐటం 1:-** పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.డి., వినుకొండ సబ్.డి., ఈపూరు మండలం, ఎ.ముప్పాళ్ళ రెవిన్యూ గ్రామ పరిధి, ఎ. ముప్పాళ్ళ గ్రామ డి.నెం.562- 2రు దాఖలా పూరా య. 4-50ట్లులోని య.2-25ట్ల మెట్ట భూమికి హద్దులు –
తూర్పు : యర్రంశెట్టి శ్రీనివాసరావు భూమి
దక్షిణం : షేక్ సోహైల్ & రేష్మా గార్ల భూమి (15.10.2024 సేల్ ప్రకారం)
పడమర : గడిగొప్పల లక్ష్మయ్య భూమి
ఉత్తరం : సీదా సత్యనారాయణ భూమి.
ఈ హద్దుల మధ్య గల య. 2-25ట్ల భూమి

**ఐటం 2 :-** పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.డి., వినుకొండ సబ్.డి., ఈపూరు మండలం, ఎ.ముప్పాళ్ళ రెవిన్యూ గ్రామ పరిధి, ఎ. ముప్పాళ్ళ గ్రామ డి.నెం.562-2రు దాఖలా పూరా య. 4-50ట్లులోని య.2-25ట్ల మెట్ట భూమికి హద్దులు –
తూర్పు : యర్రంశెట్టి శ్రీనివాసరావు భూమి
దక్షిణం : సీదా శ్రీనివాసరావు భూమి
పడమర : గడిగొప్పల లక్ష్మయ్య భూమి
ఉత్తరం : షేక్ మహబూబ్ సుభాని భూమి (ది. 15.10.2024 సేల్ ప్రకారం)
ఈ హద్దుల మధ్య గల య. 2-25ట్ల భూమి

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా తేది:25.02.2025

**భావన రామమోహన్రావు**
**చంద్రా రాజేశ్వరరావు**
**పిటిషనర్లు తరపు న్యాయవాదులు,**
**నరసరావుపేట**

---

**దావా సమన్లు**
**IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR**
**OS No: 121/ 2023**

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Chetla Sayamma….. Defendant
To.
Chetla Sayamma, W/o.Guravaiah, #12-11-503, 4th Line, Ramireddy Thota,
R/o.Guntur City and Dist.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:07-03-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:07-03-2025

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,**
**వాది తరపు అద్వకేట్,**
**రవీంద్ర నగర్, గుంటూరు.**

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR**
**AT :: RANGA REDDY DISTRICT, TELANGANA STATE,**
**PRESENT: SRI.M.SANTHOSH.**
**DISPUTE. NO. 361 OF 2024**

M/S.DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (TELANGANA) PRIVATE LIMITED, Dilskhnagar
...Disputant
Vs.
KARYAM SETTY ANANDA RAO & Others
...Opponents

To
1.Mr.KARYAM SETTY ANANDA RAO,S/o K.JAKARAIAH, Aged about 47 Years, R/o. D.No.6-6-13/C/ 6/4, Arundelpet, Guntur, A.P-522001.
2. Mr.G.DAVID, S/0.G.JOHN, Aged about 57 Years, R/o.H.No.45-29-134, 2/3, Vidhya Nagar, Guntur-522007. A.P-522325.
3. Mr.P.MOHAN RAO, S/o. P.SUNDARA RAO, Aged about 54 Years, R/o.D.No. 7-6-999/28, 2/2, Vengallarao Nagar, Near Benhar Church, Guntur-522002.
4. Mr.SHAIK JOHN, S/o. SHAIK.MEERA SAHEB, Aged about 57 Years, R/o. D.No.5-112, Musilmpeta, Yalavaro Road, Amarthalpur (P&M), Guntur,
5. CH.CHAITANYA, S/O. CH.CHANDRA SEKHARA RAO, Aged about 57 Years, R/o. Flat.No.502, B-Block, Kallam Telugu Velugu Apartment, Behind IGP Bungalow, Vivekananda Nagar, Guntur, A.P-522004.
6. Mr.D.VENKATA.BHANU PRASAD,S/o. D.GURUVACHARI, Aged about 49 Years, R/o. H.No.1-3-23/4, Ranga Rao Residency, Near Current Office, Gujjanagundla, Guntur Dist, A.P.
7. Mrs.K.SRIDEVI, W/o.K.ANANDA RAO, Aged about 45 Years, R/o.H.NO.6-6-13/C/6/4, Arundelpet, Guntur, Guntur Dist, A.P-522001.

Please take notice that the above dispute is filed against you for Recovery of Rs.4,26,527-00 Plus interest and other charges is posted to 25-02-2025 for your appearance before the office of the Deputy Registrar of Chits/Arbitrator, Ranga Reddy District, at II Floor, Sony Complex, PrashanthNagar, i.e., Kukatpally, Hyderabad-500072. At 11:30 A.M. If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)

**V.SRINIVAS REDDY**
COUNSEL FOR DISPUTANT

---

**మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**O.S. No. 332/2024**

బిట్వీన్ :
Kundurthy Ramesh Chandra Sekhar.... వాది
ఎదిరి
Sistla Venkata Subba Lakshmi Prasannam and others .... ప్రతివాదులు
**To,**
**D4 :** Pamidipati Vemsi, S/o Late Kotaiah, D.No. 1-45, Near Cheruvu Amarthaluru Village and Mandal.

పై కోర్టులో వాది మీపై యింజక్షన్ కొరకు దావా దాఖలు చేసియున్నందున మీ హాజరు కొరకు ది. 18-2-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 18-2-2025

**సిహెచ్.రాధాకృష్ణ,**
**డి.గోపినాథ్,**
**వాది తరఫు అద్వకేట్స్,**
**తెనాలి. సెల్ : 6281431269**

---

**మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**I.A. 618/2024 in O.S. No. 35/2020**

బిట్వీన్ :
Malempati Srinivasa Rao .... పిటీషనర్/ వాది
ఎదిరి
Malempati Jawaharlal and others .... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
**To,**
**R3 :** Thota Venkata Subbamma W/o Sai Babu, H.No. 1-26-15/3, Plot No. 103, Sai Residency, Nazarpet, Tenali.
**R4 :** Avula Rupadevi, W/o Korrapati Naga Anjani Vinay Kumar, H.No. 13-13-13/1, Kailasbhavan Road, Sri Ganesh Azad Road, Chenchupet, Tenalil.

పై కోర్టులో పిటీషనర్/ వాది మీపై స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ దావా దాఖలు చేసియున్నందున మీ హాజరు కొరకు ది. 03-03-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 3-3-2025

**కె.వెంకటేశ్వరరావు,**
**పిటీషనర్/వాది తరఫు అద్వకేట్,**
**తెనాలి.**
**సెల్ : 9849414350**

---

**మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**HMOP No. 246/2024**

బిట్వీన్ :
Rajichettiyar @ Ragala Tirupathamma .... పిటీషనర్
ఎదిరి
Rajichettiyar Perumal .... రెస్పాండెంట్
To,
Rajichettiyar Perumal, S/o Chidambaram, R/o 14-78-1/A, Chandrababu Naidu Colony, Marrispet, Tenali.

పై కోర్టులో పిటీషనర్ మీపై విడాకుల కొరకు పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు కొరకు ది. 19-2-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 19-2-2025

**కె.కె.రాంబాబు**
**పిటీషనర్ తరఫు అద్వకేట్,**
**తెనాలి. సెల్ : 94404 38844**

---

## ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**ప్రజాశక్తి-నకరికల్లు**
రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఐచర్ లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నకరికల్లు పాతూరుకు చెందిన అనుముల మస్తాన్ (50) బ్రిక్స్ కంపెనీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం బ్రిక్స్ రాళ్లలో వాడే చిప్స్ తీసుకురావడానికి వెళ్లి.. స్థానికంగా ఉన్న మెడికల్ స్టోర్ దగ్గర వాహనాన్ని ఆపాడు. ఇదే సమయంలో తిరుపతి నుంచి లోడుతో హైదరాబాద్‌కు అతివేగంగా వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ మస్తాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

## కానిస్టేబుల్ మృతి

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**
రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ఎస్.కె.ఇమ్రాన్ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. ఇమ్రాన్ మృతదేహానికి పలువురు పోలీసు అధికారులు నివాళి అర్పించారు. ఎస్‌పి సతీష్‌కుమార్, ఇతర అధికారులు నవులూరు గ్రామంలోని ఇమ్రాన్ వలి స్వగృహానికి చేరుకుని, కన్నీటి నివాళులు అర్పించారు. అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పోలీసుశాఖ తరపున రూ.లక్ష చెక్కును అందజేశారు. ప్రొబెషనరీ ఐపిఎస్ అధికారిణి దీక్ష, మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావు, తాడికొండ సిఐ వాసు, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

## జూదగాళ్ల అరెస్టు

**యడ్లపాడు :** కారుచోల గ్రామంలో కోత ముక్క ఆడుతున్నారన్న సమాచారంతో రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుబ్బానాయుడు, ఎడ్లపాడు ఎస్ఐ వి.బాలకృష్ణ సిబ్బందితో కలసి దాడి చేశారు. కోత ముక్క ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.12,100 నగదు స్వాధీనం చేసుకున్నారు.

## చాక్లెట్ ఇస్తానని మాయమాటలు చెప్పి..

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**
బాలికపై యువకుడు లైంగిక దాడికి యత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 26న మండల పరిధిలోని ఓ గ్రామంలో ఏడు సంవత్సరాల బాలికపై అదే గ్రామనికి చెందిన పాలపర్తి గోవింద్(27) లైంగికదాడికి యత్నించాడు. బాలికకు మాయ మాటలు చెప్పి.. చాక్లెట్లు ఆశ చూపి.. ఇంట్లోకి తీసుకెళ్లాడు. అక్కడే ఆడుకుంటున్న తోటి పిల్లలు అది గమనించి చుట్టుపక్కల వారికి చెప్పారు. దీంతో వారంతా ఆ యువకుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం అదే రోజు స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామీణ ఎస్ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేశారు.

## రహదారి ప్రమాదంలో మహిళ దుర్మరణం

**ప్రజాశక్తి-నాదెండ్ల :** రహదారి ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాతులూరు గ్రామానికి చెందిన బంటుపల్లి వీరమ్మ(57) పశువులు మేపుకొని జీవనం సాగిస్తోంది. శుక్రవారం గేదెలు తోలుకొని పొలం వైపు వెళుతుండగా.. రైల్వే స్టేషన్ సమీపంలో నరసరావుపేట నుంచి గుంటూరు వెళ్తున్న ట్యాంకరు వెనుకగా వీరమ్మను బలంగా ఢీకొంది. చక్రాల్లో ఇరుక్కుని ఆమె శరీరం నుజ్జునుజ్జయ్యింది. లారీ డ్రైవర్ పరారయ్యాడు. రెండు గేదెలకు బలంగా గాయాలయ్యాయి. మరో దూడ చనిపోయింది. మృతురాలు వీరమ్మకు భర్తతోపాటు.. వివాహమైన ముగ్గురు పిల్లలు ఉన్నారు. నాదెండ్ల ఎస్సై పుల్లారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వాగులో వృద్ధుని మృతదేహం లభ్యం

**ప్రజాశక్తి-అచ్చంపేట :** మండల కేంద్రమైన అచ్చంపేట మెయిన్ రోడ్డులో ఉన్న వాగులో కుళ్లిపోయిన దశలో ఓ వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు అచ్చంపేటకు చెందిన నెల్లూరు ఆంజనేయులు(60)గా గుర్తించారు. ఈయన తాపీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కొన్ని రోజులుగా కనిపించకపోవడంతో ఈ నెల 2న అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మృతునికి భార్య అంజమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సీఐ వెంకటప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భార్యపై బ్లేడుతో దాడి

**ప్రజాశక్తి- మాచర్ల :** భార్యను బ్లేడుతో గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పూల వ్యాపారం చేసే షేక్ రియాజ్.. తన భార్య నూర్జహాన్ పుట్టింటికి వెళ్లి, రావడం లేదన్న కోపంతో మద్యం తాగి ఆ మత్తులో ఆమె పుట్టింటికి వెళ్లి బ్లేడుతో గొంతు కోశాడు. ఘటనలో ఆమె తీవ్ర గాయాలపాలు కాగా.. కుటుంబ సభ్యులు మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రియాజ్ మద్యానికి బానిసై భార్యను వేధిస్తుండటంతో ఏడాది క్రితం నూర్జహాన్ ఇద్దరు పిల్లలను తీసుకొని పుట్టింటికి చేరుకుంది. అప్పుడప్పుడు పుట్టింటి దగ్గరకు వచ్చి గొడవ చేసే రియాజ్ గురువారం బ్లేడుతో దాడి చేసి గాయపరిచాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

## చీటింగ్ కేసులో మెడికల్ వ్యాపారి లొంగుబాటు

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :** రూ.1.90 కోట్లకు చీటింగ్ చేసినట్లు నమోదైన కేసులో పట్టణంలోని మహేశ్వరి మెడికల్ కార్పొరేషన్, మాతృశ్రీ మెడికల్ కార్పొరేషన్‌ల అధినేత చందోలు వెంకట నరసింహారావు అలియాస్ రాంబాబు శుక్రవారం నరసరావుపేట మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టులో లొంగిపోయారు. పట్టణంలోని పాతూరుకు చెందిన అర్చకులు మేళ్లచెరువు సాంబశివ శాస్త్రికి పరిచయమైన రాంబాబు.. తాను మెడికల్ షాప్ నిర్వహిస్తున్నానని, లాభాలు బాగా ఉంటాయని నమ్మబలికి 28 శాతం వాటా కింద రూ.41 లక్షలు 2021 జనవరిలో తీసుకున్నాడు. రాత పూర్వక ఒప్పందం మేరకు వ్యాపారం నిర్వహించారు. ఈ క్రమంలో తనకు తెలియకుండా బ్యాంకులో రూ.1.50 లక్షల రుణాలు పొంది సొంత అవసరాలకు వినియోగించారని బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. అనంతరం తనను సంస్థ భాగస్వామి నుంచి తప్పించారన్నారు. తన ఇంటిని కూడా తాకట్టు పెట్టించి రూ.1.90 కోట్లకు నరసింహారావు, అతని కుటుంబ సభ్యులు మోసిగించారని.. ప్రశ్నిస్తే కుటుంబ సభ్యులు దాడి చేశారన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తుండగా.. నిందితుడు స్వచ్ఛందంగా న్యాయస్థానంలో లొంగిపోవడంతో అతనికి ఇన్‌ఛార్జి న్యాయ అధికారి ఆర్.ఆశీర్వాదం పాల్ రిమాండ్ విధించారు.



### ఉద్యమ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపిద్దాం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల సమస్యలపై నిరంతరం పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ మండలంలోని వీరాపురం, శాంతినగర్, సాంబశివపేట తదితర గ్రామాల్లోని సచివాలయాల సిబ్బందికి, స్థానిక ఓటర్లకు ప్రజా సంఘాల నాయకులు కరపత్రాలిచ్చి విన్నవించారు. నాయకులు టి.శ్రీనివాసరావు,. టి.సుబ్బయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై శాసనమండలిలో గళం విప్పుతూ ఉద్యోగుల పక్షాన పోరాడుతున్న ఉద్యమ నేత కెఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు.లసిన బాధ్యత మనపై ఉందన్నారు.

### 10న నామినేషన్‌కు తరలిరండి

ప్రజాశక్తి - రాజుపాలెం : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాసంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజా సమస్యలపై శాసన మండలితోపాటు వివిధ వేదికలపై మాట్లాడుతున్నారని, ప్రత్యక్ష ఉద్యమాల్లోనూ పాల్గొంటు న్నారని అన్నారు. 10వ తేదీన గుంటూరులో నామినేషన్ వేయనున్నారని, పట్టభద్రులు భారీగా తరలిరావాలని కోరారు.



### బోదనం రేవులో చేప పిల్లల విడుదల

ప్రజాశక్తి - బెల్లంకొండ : మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరిచే దిశగా మత్స్య ప్రధాన మంత్రి సంపద యోజన పథకం ద్వారా 10 లక్షల చేప పిల్లలను మండలంలోని బోదనం రేవులో శుక్రవారం విడుదల చేశారు. జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.సంజీవరావు, మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య, మాచర్ల మత్స్య శాఖ సహాయ పర్యవేక్షకులు టివిఎ శ్రీనివాసరావు, తహశీల్దార్ అశ్రఫ్‌న్నీసా బేగం, ఎంపిడిఒ హనిమిరెడ్డి, ఇతర అధికారులు, లైసెన్స్ హోల్డర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

### విఆర్‌ఎల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎ)ల మండల కమిటీ సమావేశం స్థానిక కన్నెగంటి హనుమంతు ప్రజాసంఘాల భవనంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడిపాటి రాజారావు, ప్రధాన కార్యదర్శిగా సాతులూరి గురవయ్య, కోశాధికారిగా షేక్ మీరావలి ఎన్నికయ్యారు. విఆర్‌ఎలు శ్రీనివాసరావు, వంశీ, మరియదాసు, నారాయణ, మేరీ, పెదజాను, సాగర్, వినయ్, యేసుదానం, యాకోబు, జిలాని, మరియమ్మ, మస్తాన్, సామేలు, పుష్పరాజు పాల్గొన్నారు.



# కళామందిర్ సెంటర్‌లో ట్రాఫిక్ టెర్రర్

- నిత్యం వాహనాల రద్దీతో రాకపోకలకు నానా అవస్థలు
- ముందుకు కదల్లేక చికాకు - ఆవులతోనూ అవాంతరాలు
- పట్టించుకోవడం లేదని పోలీసులు, మున్సిపల్ అధికారులపై విమర్శలు





ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలో ప్రధాన కూడలి అయినా కళామందిర్ సెంటర్ వైపుగా ప్రయాణం అంటే భయపడే పరిస్థితులు తలెత్తాయి. వాహనా రొద, రేగుతున్న దుమ్ముతో మధ్య చిక్కుకుని దానుండి బయట పడడానికి యాతన పడాల్సి వస్తోంది.

గుంటూరు, పొనూరు, చీరాల నుంచి నరసరావుపేట వెళ్లే బస్సులు, ఇతర వాహనాలన్నీ కళామందిర్ సెంటర్‌లో ఆగుతుంటాయి. విద్యాసంస్థల బస్సులు, గ్రామీణ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేసే ఆటోలూ మొత్తంగా వందల సంఖ్యలో వాహనాలు, బైక్‌లతోపాటు కొన్ని భారీ వాహనాలూ ఇటుగానే రాకపోకలు సాగిస్తుంటాయి. 9 గంటల్లోపు అయితే ట్రాఫిక్ రద్దీ మరీ అధికం. అయితే దీన్ని క్రమబద్ధీకరించే బాధ్యతను అధికార యంత్రాంగ, పోలీసులు తీసుకున్నట్లుగా కనిపించడం లేదు. ఇదంతా ఒకెత్తయితే ఆవులు వాహనాల మధ్యకొచ్చి మరీ చికాకు కలిగిస్తున్నాయని వాహనదార్లు అసహనానికి గురవుతున్నారు.

పట్టణానికి చుట్టుపక్కల 20 కిలో మీటర్ల వరకు విద్యా సంస్థలు ఏర్పాటై ఉన్నాయి. వీటిల్లోని విద్యార్థులు 40 శాతం వరకు చిలకలూరిపేట పట్టణం వారే ఉన్నారు. వీరితోపాటు పట్టణంలోని విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థుల వాహనాలు 30 వరకు ఉదయం సాయంత్రం వేళల్లో కళామందిర్ సెంటర్ మీదుగానే వచ్చిపోతుంటాయి. ఈ సమయంలోనూ అస్తవ్యస్త ట్రాఫిక్ వాహనదార్లను అవస్థలకు గురిచేస్తోంది.

రోజువారీ కూలి పనులు చేసుకుంటేగాని భవన నిర్మాణ కార్మికులు సైతం ఇక్కడే నిల్చుని పనికోసం నిరీక్షించాల్సి వస్తోంది. వీరికి స్థానిక గాంధీ పార్కులోగాని, లేదా మరోచోటగాని స్థలం కేటాయిస్తే పనుల కోసం నిరీక్షించడంతోపాటు విశ్రాంతికీ అవకాశం ఉంటుందని కోరుతున్నారు. దీంతోపాటు సెంటర్‌లోని దుకాణాల వద్ద ప్రత్యేక చర్యలూ తీసుకోవాలనే వాదనలున్నాయని. పోలీసులు, మున్సిపల్ అధికారులు సమన్వయం చేసుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పూనుకోకుంటే ఉదయం, సాయంత్రం వేళల్లో తమ అవస్థలకు అంతే ఉండదని వాహనదార్లు అంటున్నారు.

### ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన జర్మనీ బృందం



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (ప్రకృతి వ్యవసాయం) విధానంలో పల్నాడు జిల్లాలో ఖర్చు లేకుండా రైతులు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్న విధానాన్ని జర్మనీకి చెందిన పీటర్ ఫ్లస్ టెక్నికల్ యూనివర్సిటీ, మునిచ్, సుధీర్ చెల్లా రాజన్, రిషిక ఐబిటి బృందం శుక్రవారం సందర్శించింది. యడ్లపాడు మండలం కొత్తపాలెంలో రైతు అంకారావు ప్రకృతి వ్యవసాయ విధానంలో పండిస్తున్న 'ఎ' గ్రేడ్, ఏటీఎం మోడల్ సాగు చేసే విధానాన్ని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి వివరించారు. రైతు మాట్లాడుతూ తనకున్న రెండెకరాల్లో రసాయనాలు, ఎరువులు ఉపయోగించకుండా వివిధ రకాల కూరగాయలు, పండ్ల మొక్కలు, తీగజాతి, దుంప జాతి, పండిస్తున్నట్లు చెప్పారు. 'ఎ' గ్రేడ్ మోడల్ విధానంలో 365 రోజులూ భూమిని కప్పి ఉంచే పద్ధతిని అనుసరిస్తూ నిరంతరం ఆదాయం పొందుతున్నామన్నారు. అమలుకుమారి మాట్లా డుతూ పల్నాడు జిల్లాలోని నరసరావుపేట మండలం పెదరెడ్డిపాలెంలో భవనం ఈశ్వరరెడ్డి ఏడాదంతా పంటలు పండే విధంగా పలు పంటలు సాగు చేస్తూ నిరంతరం ఆదాయం పొందుతున్నారన్నారు. ఘనజీవామృతం, ద్రవ జీవామృతాలు వాడటం వల్ల నేల ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తులు సాధించవచ్చని వివరించారు.

# రైతులు, కూలీలు, కార్మికులను విస్మరించిన బడ్జెట్

- ప్రజల్ని కొట్టి కార్పొరేట్ పెద్దలకు దోచిపెట్టేలా రూపకల్పన
- వ్యవసాయానికి, ఉపాధి హామీకి నిధులేవీ?
- కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేదిగా ఉందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ విమర్శించారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశానికి వెన్నెముకైన వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపు పెంచాలని, కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కూలీలు, కౌలురైతులు గురించి ప్రస్తావనే బడ్జెట్లో లేదన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు కేటాయింపులు తగ్గాయని, పంటలకు మద్దతు ధరలకు సంబంధించి ప్రస్తావన లేదని, ఉపాధి హామీకి, విద్య, వైద్య రంగాలకు భారీగా నిధులు కోత పెట్టారని అన్నారు. విభజన హామీలను పక్కన పెట్టి ఆంధ్ర రాష్ట్రానికి మొండి చేయి చూపడం అన్యాయమన్నారు. వైసిపి అధికారంలో ఉండగా పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే విమర్శించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఎత్తు తగ్గించడం సరైందేనని అనిపిస్తుందా అని ప్రశ్నించారు. పోలవరం ఎత్తు తగ్గించకుండా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 45.72 డిజైన్ ప్రకారం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, ఎత్తు తగ్గిస్తే ఆశించిన మేర ప్రయోజనం ఉండదని చెప్పారు. బడ్జెట్ ముందే వచ్చిన ఆర్థిక సర్వేలో జాతీయ అభివృద్ధి తిరోగమన దశలో ఉందని, కొనుగోలు శక్తి క్షీణిస్తోందని తేలిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల వేతనాలు పెరగకపోగా, ఆహార వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ఉపాధి అవకాశాలు సన్నగిల్లిపోతున్నాయని నివేదిక పేర్కొందన్నారు. దానిని బడ్జెట్ ఏమాత్రమూ పట్టించుకో లేదని విమర్శించారు. 64 శాతం జిడిపితో వికసిత భారత్ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విభజన హామీల చట్టంలో పేర్కొన్న అంశాలను రాబట్టడంలో ఎన్‌డిఎలో భాగస్వాములైన చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. అమరావతికి నిధులు ఇవ్వకుండా అప్పు ఇస్తున్నారని విశాఖ రైల్వే జోన్, విశాఖ మెట్రో, కడప స్టీల్ ఫ్యాక్టరీలకు నిధులు ఇవ్వకపోగా అడవులను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి ఆదివాసీలను అడవుల నుంచి తరిమివేయడానికి కుట్ర పన్నారని, ఆపరేషన్ కగార్ ఇందుకు సాకని, దీన్ని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై సిపిఎం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు కె.రామారావు మాట్లాడుతూ పంటలకు మద్దతు ధర కల్పించాలని, ఎరువుల ధరలు తగ్గించాలని, ఉపాధి హామీ కూలీలకు ఏడాదిలో 200 పని దినాలు కల్పించి రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ తరహా రైతు రుణ విమోచన చట్టం చేయాలని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫా ర్సులు అమలులోతనే వ్యవసాయ రంగం సంక్షోభం నుండి బయట పడుతుందని స్పష్టం చేశారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. స్కీం వర్కర్లకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# 10న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు నామినేషన్

## గుంటూరులో భారీ ర్యాలీ, సభను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి - తాడేపల్లి**

కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు నామినేషన్ కార్యక్రమానికి ఈనెల 10వ తేదీ గుంటూరు తరలి రావాలని సిఐటియు జిల్లా నాయకులు పాశం రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి తాడేపల్లి మేక అమర రెడ్డి భవన్‌లో జరిగిన రైతు, కార్మిక, ఐద్వా, ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో లక్ష్మణరావు గెలుపును కోరుతూ ఐద్వా నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశంలో రామారావు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు విజ యాన్ని కాంక్షిస్తూ సభ ఉంటుందని తెలిపారు. సభ అనం తరం అభ్యర్థితో కలిసి గుంటూరు కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావు నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేస్తారని చెప్పారు. చట్ట సభలో కార్మిక, రైతాంగ, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రజల గెలుపుగా భావించాలని రామారావు చెప్పారు. ప్రతి ఓటర్‌ను కలిసి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. సంస్థలను కూడా కలిసి లక్ష్మణరావు మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బురగా వెంకటేశ్వర్లు, వివిధ ప్రజాసంఘాల నాయకులు శివశంకర్ రావు, శ్రీనివాస్ కుమార్ సుబ్బారెడ్డి, దుర్గారావు, డివి భాస్కర్ రెడ్డి, డి విజయబాబు, కె మేరీ, వైభరణ బాస్, కె బాబురావు, వై సుబ్బారావు, బెనర్జీ, శేషయ్య, ఎస్.కె. బాష, డి.కోదండ రామయ్య, బి.రామారావు, రమణ, ఎన్.దుర్గారావు పాల్గొన్నారు.


తాడేపల్లి సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు


గుంటూరు సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు


మంగళగిరి మండలం నిడమర్రులో ప్రచారంలో నాయకులు


పెదనందిపాడు మండలంలో ప్రచారంలో నాయకులు

**ప్రజాశక్తి-గుంటూరు**

రైతాంగ పక్షపాతి కెఎస్ లక్ష్మణరావును ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం బ్రాడీపేటలోని పిఎల్‌రావు భవన్‌లో జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ మాట్లాడుతూ కేఎస్ లక్ష్మణరావు సుదీర్ఘ కాలంపాటు శాసనమండలిలో రైతులు, కౌలు రైతుల సమస్యలపై గళం విప్పుతున్నారన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణపై నిరంతరం పోరాడుతున్న ప్రజా ప్రతినిధి అన్నారు. ఏపార్టీ అధికారంలో ఉన్నా జిల్లాలోని అధికారిక వేదికలలోనూ రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారన్నారు. కావున పార్టీలకు అతీతంగా లక్ష్మణరావును గెలిపించుకోవా లన్నారు. ఈనెల 10వ తేదీన లక్ష్మణరావు నామినేషన్‌కు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు , చింతల భాస్కర్ రావు, సత్యనారా యణలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - మంగళగిరి రూరల్**

ఎమ్మెల్సీ అభ్యర్థిగా కె ఎస్ లక్ష్మణ్ రావుని గెలిపించమని కోరుతూ నిడమర్రు హైస్కూల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం.డా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం. బాగ్యరాజు మాట్లాడుతూ కేఎస్ లక్ష్మణ్ రావు శాసనమండలిలో ఉపాధ్యాయ సమస్యలపై, సచివాలయ ఉద్యోగుల సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై, రైతుల సమస్యలపై, విద్యార్థుల సమస్యలపై, ప్రభుత్వ కాంట్రాక్టర్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. తిరిగి మరల ఎమ్మెల్సీగా లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం అంకమ్మరావు పాల్గొన్నారు

**ప్రజాశక్తి - పెదనందిపాడు**

ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ శుక్రవారం పెదనందిపాడు, నాగులపాడు గ్రామాలలో ప్రజా సంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గృహాల వద్ద ఓటర్లను కలిసి లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, గారపాటి రమేష్, నూరుబాషా సుభాన్‌సాహెబ్, గుగ్గిలం సాయిబాబు, కొత్త వెంకటశివరావు పాల్గొన్నారు.

## విచారణ చేపట్టిన క్లూస్ టీం

**ప్రజాశక్తి - తాడేపల్లి**

తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు రెండు రోజుల క్రితం గార్డెన్‌కు నిప్పంటుకున్న సంగతి విదితమే. అందులో భాగంగా శుక్రవారం క్లూస్ టీం ఆ ప్రాంతానికి చేరుకుని విచారణ చేపట్టింది. ఆ ప్రాంతంలో ఉన్న సిసి కెమెరాల ఫుటేజీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రెండు రోజుల్లో ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని క్లూస్ టీం తెలిపింది.


మంగళగిరి ఎయిమ్స్‌ను సందర్శించిన సుమన్ బెరీ

## నీతి అయోగ్ వైస్‌చైర్మన్ ఎయిమ్స్ సందర్శన

**ప్రజాశక్తి - మంగళగిరి**

నీతి ఆయోగ్ సాధించిన పురోగతిని సమీక్షించేందుకు సంస్థ వైస్ చైర్మన్ సుమన్ బెరీ శుక్రవారం అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) మంగళగిరిని సందర్శించారు. ఎయిమ్స్ మంగళగిరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్. అహంతెమ్ శాంతా సింగ్ నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమర్ బెరీని సత్కరించారు. అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ కల్నల్. శశికాంత్ తుమ్మా పరిశోధన, విద్య, రోగుల సంరక్షణ సేవలపై సంస్థ యొక్క పురోగతిపై వివరణాత్మక నివేదికను అందించారు. సుమన్ బెరీ ఆసుపత్రిలోని వివిధ రోగుల సంరక్షణ ప్రాంతాలను, ఓపిడి నమోదు ప్రాంతం, ఓపిడి సంప్రదింపులు, వేచి ఉండే ప్రాంతాలు, రేడియేషన్ ఆంకాలజీ బ్లాక్‌ని సందర్శించారు. వైద్య అధ్యాపకులు వారి వారి విభాగాలలో అందిస్తున్న వివిధ సేవల గురించి ఆయనకి వివరించారు.

## కెఎల్‌పి స్కూల్లో ఘనంగా క్రీడా వార్షికోత్సవం

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం 40వ క్రీడా వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి.రమేష్, పాఠశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ఏఒ వెంకట్రావు, పాఠశాల హెచ్‌ఎం జి.రత్తయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ బి. శైలజ క్రీడా పతా కాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి చదువుకు, క్రీడలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అందుకే ఎల్‌కెజి, యుకెజి విద్యార్థులకు మోటార్ స్కిల్స్ అభివృద్ధి కోసం క్రీడా పరికరాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఏడాది క్రీడా ప్రాంగ ణాన్ని మరింత విస్తరింప జేస్తున్నామని, కబడ్డీ కోర్ట్, ఫుట్ బాల్ కోర్ట్, వాలీబాల్ కోర్ట్, త్రోబాల్ కోర్ట్, స్కేటింగ్ ట్రాక్‌ను మరిం త అధునాతనంగా తయారు చేస్తున్నామని తెలి పారు. బాలికల క్రికెట్ జట్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు. డాక్టర్ డి.రమేష్ మాట్లా డుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆట నేర్చుకోవాలనీ, దాని వల్ల మాన సికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మంచి నైపుణ్యాన్ని పెంపొందిం చటానికి పాఠశాలలో అన్ని రకాల యాక్టివిటీస్, వాటికి తగ్గ శిక్షకులు, క్రీడా ప్రాంగణాలు ఉన్నాయన్నారు. ఈ సంద ర్భంగా కర్రసాము, మ్యాజిక్, కరాటే, డంబెల్స్, రింగ్స్ కోలా టం ప్రదర్శించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు అందజేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న స్కూల్ సెక్రెటరీ తదితరులు

## శ్రీశైలం ఈవో శ్రీనివాసరావుకు సత్కారం

**ప్రజాశక్తి - మంగళగిరి**


ఈవోను సత్కరించిన రమేష్ దంపతులు

శ్రీశైలంలో శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వ హణాధికారిగా దేవస్థానం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న శ్రీనివాసరావు ను శుక్రవారం మంగళగిరికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, అనిత దంపతులు శాలు వాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీనివాస రావు ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవస్థా నంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, భక్తుల మన్న నలు పొందుతున్నారని తెలిపారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి దీవెనలతో ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దేవ స్థానం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

## క్విజ్‌లో టిజెపిఎస్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-గుంటూరు**


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటింగ్స్ ఆఫ్ ఇండి యా- విజయవాడ చాప్టర్ వారు ఈనెల 6న నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో స్థానిక టిజెపిఎస్ కాలేజి ఎంబిఎ విద్యార్థులు ప్రతిభ చూపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి మాట్లాడుతూ తమ విద్యార్థులు స్.వెంకట సాయిప్రదీప్, బి.హెచ్. రోహిత్ కుమార్ పోటీలో పాల్గొని తృతీయ స్థానం సాధించారని తెలిపారు. శుక్రవారం ఆయా విద్యార్థులను ప్రిన్సిపాల్, కళాశాల సెక్రటరీ కె.వి.బ్రాహ్మం ఎంబిఎ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యూ.రవి కుమార్ అభినందించారు.

**ఆర్ ప్రోగ్రామ్‌పై టిజెపిఎస్‌లో అతిథి ఉపన్యాసం..**

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో 'ఆర్' ప్రోగ్రామింగ్ గురించి అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య వక్తగా విచ్చేసిన చలపతి ఇంజినీరింగ్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యు.గోపిరాజు మాట్లాడుతూ ఆర్ ప్రోగ్రాం ద్వారా గణాంక, గ్రాఫికల్ టెక్నిక్‌లను ఉపయోగించి ప్రోగ్రాంలను ఏవిధంగా చేయవచ్చో తెలియజేశారు. డేటా సైన్స్‌లో ఈ ప్రోగ్రాంను ఎలా ఉపయోగించవచ్చో విద్యార్థు లకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, కంప్యూటర్ విభాగాదిపతి, వైస్ ప్రిన్సిపాల్ ఎ.భానుమురళిధర్, వై.మార్కండేయులు, వై.వి.ఎస్. కుమార్, కె.నాగేశ్వరావు పాల్గొన్నారు.

## 66వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

**ప్రజాశక్తి-తాడేపల్లి** : చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిలు చెల్లిం చాలని ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 66వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎన్ సుబ్బారావు, ఎస్.కె. స్మాయిల్, ఎస్.కె. ఆరిఫ్, ఎండి రహి తుల్లా, ఎస్.కె సుభాని, ఏ రాంబాబు కూర్చున్నారు. దీక్ష లను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, ఆదినారాయణ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పాలక పార్టీలు కార్మి కుల సమస్యను పరిష్కరించి తమ చిత్తశుద్ధి నిరూపించు కోవాలని కోరారు. ఆ మేరకు ప్రభుత్వం, మంత్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, బి అంకయ్య, ఎం గురవయ్య, టీ నాగేశ్వరరావు, వి రిబ్కా, దుర్గ భవాని , ఈ సారమ్మ, వై రమాదేవి పాల్గొన్నారు.

## హిందూఫార్మసీ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో శుక్రవారం డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఫార్మా.డి కోర్సులలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం మాట్లాడుతూ తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. కళాశాలలో ఉన్న నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల సేవలను, మౌలిక వసతులను వినియోగించుకొని ఉత్తమ ఫార్మసిస్టులుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సీతారామయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.వాసునాయక్, డాక్టర్ పి.జవహర్‌బాబు, సి. హెచ్.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయగ్రంథాల రచయిత పెండ్యాల మృతి

### పార్థివ దేహం జిఎస్ఎల్‌కు అప్పగింత

**ప్రజాశక్తి-గుంటూరు**



ప్రముఖ న్యాయ శాస్త్ర (తెలుగు) గ్రంథరచయిత, వామపక్షవాది పెండ్యాల సత్యనారాయణ (72) రాజ మండ్రిలో మృతి చెందారు. ఆయన స్వస్థలం గుంటూరు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. కుమార్తె సంధ్య చార్టర్డ్ అకౌంటెంట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. అత్యంత క్లిష్టమైన న్యాయశాస్త్ర గ్రంథాలను సరళతరమైన వాడుక భాషలోకి వ్యాఖ్యాన సహితంగా అనువది ంచిన ఘనత సత్యనారాయణది. ఎందరో న్యాయశాస్త్ర విద్యార్థు లకు, న్యాయవాదులకు, పోలీస్ అకాడమీ వారికి ఆయన రచనలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. పెండ్యాల ఆఖరి కోరిక మేరకు ఆయన పార్థివదేహాన్ని వైద్య పరిశోధన నిమిత్తం జిఎస్- ఎల్. మెడికల్ కాలేజీకి అప్పగించారు. ఆయన కళ్ళను ఐబ్యాంకుకు దానం చేశారు. ఆయనకు అవిభక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశిష్టభాషా సేవా పురస్కారంతో సత్కరించింది.

# ఎనీటైం మద్యం!

- గ్రామాల్లో బెల్టు దుకాణాల జోరు
- ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు..
- 24 గంటలూ అమ్మకాలు



**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

గత ప్రభుత్వంలో నాణ్యత లేని మద్యం తాగి పదుల సంఖ్యలో మందుబాబులు మృత్యువాత పడ్డారు. పట్టణంలో ఒకే రోజు ముగ్గురు చనిపోయిన ఘటన చోటుచేసుకుంది. కిడ్నీ, లివర్ పాడవ్వడం.. వివిధ రకాల వ్యాధులకు గురి కావడంతో ఎంతో మంది ఆర్థికంగానూ నష్టపోయారు. తాము అధికారంలోకి వస్తే మద్యం ధరలు తగ్గిస్తామని.. నాణ్యమైన మందు సరఫరా చేస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు మందుబాబులకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేశారు. ఆ స్థానంలో గతం మాదిరి ప్రైవేట్ వ్యక్తులకే వైన్‌షాపులను కట్టబెట్టారు. నాణ్యమైన మద్యం మాట అటుంచితే.. 24 గంటలూ మందు అందుబాటులోకి వచ్చింది. స్వయంగా వ్యాపారులే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి బెల్టు షాపులు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నివారించాల్సిన ఎక్సైజ్ అధికారులు.. చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే.. పరోక్షంగా బెల్టుదుకాణాలకు సహకరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మద్యం అమ్మకాలు ఎం.ఆర్.పి. ధరల ప్రకారమే అమ్మాలనే నిబంధనలను కూడా ఎక్కడా అమలు చేయడం లేదు. సందర్భం, సమయాన్ని బట్టి ధర మారిపోతూ ఉంటోంది. క్వార్టర్ సీసాపై సాయంత్రం 8-9 గంటలు దాటిన తరువాత రూ.5-10లు చొప్పున అదనంగా వేసుకుని విక్రయిస్తున్నారు. సాధారణంగానే గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు దుకాణాల్లో ఎంఆర్పీ కంటే రూ.5 నుంచి రూ.10 వరకు అదనంగా తీసుకుంటారు. ఇప్పుడు డిమాండ్‌ను బట్టి అదనంగా దోచుకుంటున్నారు.

**ఎనీటైం మందు సిద్ధం**

మరోవైపు బెల్టు షాపుల్లో మద్యం విక్రయాల్లో కనీసం సమయ పాలన పాటించడం లేదు. ఉదయం10 నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం అమ్మకాలు చేపట్టాలనే నిబంధన స్పష్టంగా ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో 24 గంటలూ విక్రయాలు సాగుతున్నాయి. రాత్రివేళల్లో సగం తలుపులు దించి, బహిరంగంగానే విక్రయిస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి.. మద్యం దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు.. ఎలాగైనా ఏడాది లోపు గానీ, లీజు గడువు ముగిసేలోపు గానీ ఖర్చులు వడ్డీలతో సహా రాబట్టుకునే యోచనలో ఉన్నారు. ఎలాంటి అడ్డదారులతోనైనా సొమ్ము చేసుకొనే పనిలో పడ్డారు. అందులో భాగంగా అనధికారికంగా షాపులోనే తాగేందుకు రూములు ఏర్పాటు చేస్తూ మినీ బార్లను తలపించే విధంగా చేస్తున్నారు. ఇలా అనధికారికంగా ఏర్పాటు చేసిన బార్లకు ఎక్సైజ్ శాఖ అధికారులకు మామూళ్లతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం దుకాణాలు దక్కించుకున్న వారితో ఎక్సైజ్ అధికారులు నెలవారీ మామూళ్లపై ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం.

ఈ నేపథ్యంలోనే మద్యం అమ్మకాల కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బెల్టు షాపులు నిర్వహించాల్సి వస్తోందని దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు. ఫలితంగానే విక్రయాలు పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు అంటున్నారు. ఇటీవల జనవరి 26న మద్యం దుకాణాల ద్వారా విక్రయాలు నిషేధమైనా.. బెల్టు దుకాణాల ద్వారా రూ.లక్షల్లో అనధికార వ్యాపారం జరిగినట్లు తెలుస్తోంది.



## ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ఎన్నిక

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

చిలకలూరిపేట చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా కొత్తమాసు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఆరెకట్ల కోటేశ్వరరావు, కోశాధికారిగా కొప్పరావు రాధాకృష్ణ, అదనపు ప్రధాన కార్యదర్శిగా కొంజేటి వెంకటరత్నం ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక వాసవి జ్ఞానమందిరంలో వ్యాపార సంఘాల సమావేశం నిర్వ హించారు. అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెల్లంపల్లి రవిశంకర్, గుర్రం సాంబశివరావు, చేవూరి కృష్ణమూర్తి, కనమర్లపూడి రమేష్, కొత్త కోటేశ్వరరావు, తవ్వ నాగమల్లేశ్వరరావు, ఎం.గోపాల్, పట్టణానికి చెందిన పలు వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బీసీలకు రక్షణ చట్టం అవసరం


**ప్రజాశక్తి-రొంపిచర్ల**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రం రొంపిచర్లలో సంఘ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులు సరికొండ తిమ్మరాజు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు గత ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్ కల్పిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కేటాయించడం అభినందనీయమన్నారు. ఇదే సందర్భంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల శాతం ఇంకా పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అట్టడుగు కులాలకు రక్షణ నిమిత్తం బీసీ రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు కోనేటి నరసింహారావు, సరికొండ పార్థసారథి, రాజు, ముక్కడాల శ్రీనివాసరావు, గుమ్మడిదల సాంబశివరావు, చక్రవరం వెంకటేశ్వరరాజు, షేక్ సైదా, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ వరకు సాగునీరు అందించాలి

**ప్రజాశక్తి-పెదకూరపాడు**

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని అమరావతి మేజర్‌కు ఏప్రిల్ వరకు సాగునీరివ్వాలని పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్) ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పెదకూరపాడు తహసీల్దార్ ధనలక్ష్మికి వినతిపత్రం అందించారు. పీడీఎఫ్ కన్వీనర్ డి.శేషారావు మాట్లాడుతూ.. మేజర్, మైనర్ కాలువల కింద మిరప, పొగాకు, మొక్కజొన్న, జొన్న, ఇతర పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఆ పంటలకు నీరు నిరంతరంగా ఇవ్వాలన్నారు. లేనిచో పంటలు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాలువలకు నాచు తొలగించి నీరు అందిస్తున్నందుకు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌కు, మండల టిడిపి అధ్యక్షులు అత్తిమల్ల రమేష్, డీసీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, ఇతర నాయకులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.మస్తానరావు, బి.రవికిరణ్, ఎం.నరసింహారావు, వై.నరేంద్ర, వి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

నరసరావుపేట పట్టణం చిలకలూరిపేట రోడ్డులోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు పారిశ్రామిక అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సదస్సులో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యాపారవేత్తలుగా మారాలని అన్నారు. దీనికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. వ్యాపారాన్ని ఎలా ప్రారంభించాలి, వ్యాపారంలోని మెలకువలు, వస్తువుల మార్కెటింగ్ ఎలా చేయాలనే విషయాలను వివరించారు.

ప్రస్తుత సమాజంలో విద్యార్థులు, యువత ఉద్యోగాలపై ఆధార పడకుండా సొంత ఆలోచనతో వ్యాపారం ప్రారంభించి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.

## 'సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి'

**ప్రజాశక్తి - విజయపురిసౌత్**

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఈ నెల 15న నిర్వహిస్తున్నట్లు బంజారాల రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఆర్.భీమా నాయక్ తెలిపారు. శుక్రవారం మాచర్లలో ఆయన మాట్లాడుతూ ఆ రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని.. అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వమే సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరపాలని విజ్ఞప్తి చేశారు. అత్యధిక జనాభా కలిగిన మాచర్ల నియోజకవర్గంలో బంజార భవనానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు నాయక్, రాజ్‌కుమార్ నాయక్, మంత్రు నాయక్, అంజా నాయక్, వెంకటేశ్వర్లు, శ్రీను, గుండ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో వంద శాతం స్వచ్ఛత సాధన లక్ష్యం

**ప్రజాశక్తి - యడ్లపాడు**




పాఠశాలల్లో 100 శాతం స్వచ్ఛత సాధనే లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నట్లు అసిస్ట్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ జాస్తి రంగారావు తెలిపారు. ఎడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐటిసి, అసిస్ట్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు బంగారు భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత, మౌలిక వసతుల కల్పన, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై శిక్షణ తరగతులు నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు హాజరైన ఈ శిక్షణలో.. పాఠశాలల ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్తులో ఆయా పాఠశాలల్లో చేయదగ్గ మార్పులు, స్వచ్ఛత నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మోడల్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం దశలవారీగా మండలంలోని మిగిలిన అన్ని ప్రభుత్వ పాఠశాలలనూ తీర్చిదిద్దేలా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఎంఈఓ ఎంవీ నాగరత్నం అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో లింగారావుపాలెం జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కె.వెంకటరామిరెడ్డి, అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ డిప్యూటీ డైరెక్టర్ పావులూరి రవిబాబు, కోఆర్డినేటర్లు డేవిడ్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**


ప్రతి ద్విచక్ర వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నరసరావుపేట ట్రాఫిక్ ఎస్సై వేణు అన్నారు. శుక్రవారం ద్విచక్ర వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వంటి కీలక డాక్యుమెంట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై వేణు మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడంతో పాటు, ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరిచే లక్ష్యంతో తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులతో మాత్రలు మింగించాలి

**ప్రజాశక్తి - దాచేపల్లి**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంబంధిత ప్రచార చిత్రాలను ఎంపీడీఓ రత్నం ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 10న మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పక మింగించాలన్నారు. సమావేశంలో మండల విద్యాధికారి ఎం.పినాకపాణి, వైద్యాధికారులు డాక్టర్ అమూల్య, మధు తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట :** విద్యార్థుల్లో రక్తహీనత కలిగించే నులిపురుగులకు నివారణ చర్యలు తీసుకోవాలని అచ్చంపేట ఎంపీడీవో కె.శ్రీనివాసరావు అన్నారు. అచ్చంపేట మండల అభివృద్ధి కార్యాలయంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.




## 10న నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**ప్రజాశక్తి - క్రోసూరు**

ఆరోగ్యవంతమైన పిల్లల జీవన విధానంలో భాగంగా నులి పురుగు నిర్మూలన కార్యక్రమాన్ని పటిష్టవంతంగా అమలు చేయాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, వైద్యాధికారులు ధనుష్ షాద్, సిరి చందన అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఈ నెల 10న 1 నుంచి 19 ఏళ్లలోపు వయసు గల బాలబాలికలందరికీ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి బిడ్డా నులి పురుగుల బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆల్బెండజోల్ మాత్రల ద్వారా నులిపురుగుల రహితంగా సమాజాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి సాంబశివరావు, హెల్త్ సూపర్వైజర్ శివుడు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాశక్తి-ఈపూరు**

మండలంలోని ఈపూరు, కొచ్చర్ల, ఎ.ముప్పాళ్ల, ఊడిజర్ల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఎస్.గాంధీ బాబు తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం అర్ధరాత్రి రెండు గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు.. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత సరఫరా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

**పల్నాడు జిల్లా :** రొంపిచర్ల మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహణ పనుల నేపథ్యంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని ఆ శాఖ ఏఈ కె.రాంబాబు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోనుందని పేర్కొన్నారు.

**చిలకలూరిపేట :** సబ్ స్టేషన్, లైన్ల మరమ్మతుల నేపథ్యంలో చిలకలూరిపేట టౌన్ 1 పరిధిలోని గాంధీపేట, సుబ్బయ్య తోట, ఆర్.టి.సి కాలనీ, ఎన్ ఆర్ టి సెం టర్ నుంచి పాత రిజిస్టర్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, చీరాలరోడ్డు, దాసరి కాలనీ, పెదనందిపాడు రోడ్డు, చీరాల రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు మున్సిపల్ ఆఫీస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని డి.ఈ.ఈ. అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ 2 పరిధిలోని పోలిరెడ్డిపాలెం, బ్యాంకు కాలనీ, నరసరావు పేట రోడ్డు, మదర్ థెరిస్సా కాలనీ,

## వేసవి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డు సచివాలయాల వారీగా

గుంటూరు నగరంలో రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుచర్యల్లో భాగంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ని సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ చాంబర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయాల వారీగా నివాసాలు, కమర్షియల్ సంస్థలు, బావులు, బోర్లు, ప్రస్తుతం ఇస్తున్న సరఫరా, వేసవిని దష్టిలో పెట్టుకొని ఇవ్వాల్సిన సరఫరా వంటి వివరాలతో సోమవారం నాటికి ఏఈల వారీగా సమగ్ర నివేదిక అందించాలన్నారు. గతంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాల వివరాలు, ఈ ఏడాది ఏర్పాటు చేయాల్సినపాయింట్స్ వివరాలు, సచివాలయాల వారీగా పైప్ లైన్‌లకు మరమత్తులు చేపట్టాల్సిన లిస్టు లు కూడా అందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంటికీ త్రాగునీటి సరఫరా నూరు శాతం జరిగేలా చూడాల్సిన భాధ్యత ఏఈలదేనని, ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలుతీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు : సబ్‌కలెక్టర్

ప్రజాశక్తి తెనాలి



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సంజన సింహ

కృష్ణ-గుంటూరు జిల్లాలో జరిగే పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టి నట్లు సబ్ కలెక్టర్ సంజనసింహ చెప్పారు. స్థానిక కార్యా లయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 27న నిర్వహించే ఎన్నికల్లో డివి జన్‌లో మొత్తం 45,707 మంది ఓటర్లు ఉండగా, వారిలో 23,273 మంది తెనాలి నియోజకవర్గ ఓటర్లని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు తెనాలి పట్టణ, రూరల్ పరిధిలో 24 పోలీస్ స్టేషన్లు ఉండగా, మరో మూడు కొల్లిపర మండ లంలో ఉన్నాయన్నారు. డివిజన్‌లో ఉన్న మరో 24 పోలింగ్ స్టేషన్లతో కలిపి మొత్తంగా 51 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు చెప్పారు. అయితే 1000 మంది ఓటర్లకు పైబడి ఉన్న ఉన్నచోట అదనపు పోలింగ్ స్టేషనుకు అనుమతి పొందే అవకాశం ఉన్న నేపథ్యంలో మరో ఎని మిది పోలింగ్ స్టేషన్ల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. కొత్తగా ప్రతిపా దించిన పోలింగ్ స్టేషన్లలో తెనాలి, మంగళగిరి మండలా లలో రెండు చొప్పున, తాడేపల్లి మండలంలో మూడు, పొన్నూరు మండలంలో ఒక పోలింగ్ స్టేషనుకు ప్రతిపా దించినట్లు చెప్పారు. ప్రతిపాదిత పోలింగ్ స్టేషన్లకు ఎలక్షన్ కమిషన్ నుంచి అనుమతి రావాల్సి ఉందన్నారు. 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మార్చి మూడో తేదీన కౌంటింగ్ ఉం టుందన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి కేటా యించిన సిబ్బందికి త్వరలోనే జిల్లా కేంద్రంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



బ్రోచర్‌ని ఆవిష్కరిస్తున్ననాయకులు

## పారిశుధ్య కార్మికుల రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

అసెంబ్లీ, సచివాలయంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల రెండు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజ్ కోరారు. అసెంబ్లీ పారిశుధ్య కార్మికుల విస్తృత తస్థాయి సమావేశం మల్కాపురంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రవి, భాగ్యరాజ్ మాట్లాడుతూ, అసెంబ్లీ, సచివాలయాన్ని నిరంతరాయంగా శుభ్రపరిచే అసెంబ్లీ, సచివాలయ కార్మికుల రెండు నెలల జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. జీతాలు చెల్లించకపోతే కార్మికులు ఏమి తిని పని చేస్తారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ మారినప్పుడల్లా జీతాలు నెలల తరబడి పెండింగ్ లో ఉంటున్నాయని కొన్ని సందర్భాల్లో జీతాలు, పిఎఫ్, ఈఎస్ఐ, ఎగ్గొట్టి వెళ్లిపోయిన సందర్భాలు ఉన్నాయని, పలుమార్లు ఆందోళన చేసి వాటిని సాధించుకున్న పరిస్థితి ఉందని వారు అన్నారు.ఇలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే సి ఆర్ డి ఎ పరిధిలోకి కార్మికులను తీసుకొని పనిచేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కార్మికులకు జీతాలు చెల్లించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## రౌడీయిజాన్ని రూపు మాపడమే లక్ష్యం : అడిషనల్ ఎస్‌పి

### సుల్తానాబాద్‌లో కార్డెన్‌సెర్చ్ - సరైన ధ్రువపత్రాల్లేని 56 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రౌడీయిజాన్ని పూర్తిగా రూపుమాపడమే పోలీసుశాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా అడిషనల్ ఎస్‌పి జి.వి రమణ మూర్తి అన్నారు. జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్ ఆదేశాలతో శుక్ర వారం స్థానిక సుల్తానాబాద్‌లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మూడవ పట్ట ణం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా కొత్త వ్యక్తులకు, నేరాలకు పాల్పడు తున్న వారికి ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో ఆశ్రయం కల్పించ కూడదని రమణమూర్తి సూచించారు. సుమారు 140 మంది పోలీసు బలగాలు, 10 స్పెషల్ పార్టీ పోలీసులతో బృందాలుగా ఏర్పడి 340 ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలించా మన్నారు. స్థానికంగా ఉపాధి పొందుతున్న ఇతర రాష్ట్రాల వారి వివరాలను సేకరించామని చెప్పారు. తనిఖీల్లో భాగం గా సంబంధిత ధ్రువపత్రాలు లేని 56 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.




స్థానికులకు కౌన్సెలింగ్ ఇస్తున్న అడిషనల్‌ఎస్‌పి జివిఆర్ మూర్తి

పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి నేరచరిత్ర కలిగిన ముగ్గురు రౌడీ షీటర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గంజాయి రహిత పట్టణంగా తెనాలిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో తెనాలి డిఎస్పి బి.జనార్ధనరావు, సిఐలు ఎస్ రమేష్‌బాబు, వి.మల్లికార్జునరావు, కె.రాముల నాయక్, ఎస్సైలు, సిబ్బంది పాల్గున్నారు.

## 12న పద్య గాన పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీ బద్రావతి సమేత భావనరసి స్వామివార్ల కళ్యాణ మహోత్సవం ఉత్సవాలలో భాగంగా పాత మంగళగిరి పద్మశాలి బహుత్తమ సేవా సంఘం కళ్యాణ మండపం వారి ఆధ్వర్యంలో "పవళింపు సేవ" పురస్కరించుకొని ఈనెల 12వ తేదీన పౌరాణిక కళాకారులకు పద్య గాన పోటీలు నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు విశ్వశాంతి కళాపరిషత్ కన్వీనర్ పి లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం పాత మంగళగిరిలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. పోట్లాబత్తుని వారి లక్ష్మీశారీస్ సౌజన్యంతో విశ్వశాంతి కళాపరిషత్, మంగళగిరి సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించినట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు, మంగళగిరి బుద్ధ విహార అధ్యక్షులు రేఖా కష్ణార్జునరావు, కారంపూడి అంకమ్మరావు, చందుపట్ల భూపతి, మునగాల బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ-శ్రమ కార్డుల కోసం నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - మంగళగిరి

అసంఘటిత రంగ కార్మికుల కోసం ప్రభుత్వం అందజేస్తున్న ఈ-శ్రమ కార్డుల కోసం ప్రతి కార్మికుడు రిజి స్ట్రేష న్ చేసుకోవాలని మంగళగిరి అసిస్టెంట్ కార్మిక శాఖ అధి కారి సిహెచ్ శ్రీరామమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ రంగంలో పని చేసేవారైనా ఈకార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈకార్డుతో పలు ప్ర యోజనాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీ నుండి రత్నాల చెరువులోని భద్రావతి గుడి సెంటర్‌లో రిజిస్ట్రేషన్ ప్రకియ ప్రారంభమవుతుందని తెలిపారు. వివరాలకు 9492555160నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## వ్యర్థాల నిర్వహణ ద్వారా గ్రామాలకు సంపద




మాట్లాడుతున్న డిపిఒ నాగసాయికుమార్

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామాలలో వ్యర్థాల ద్వారా సంపద తయారీపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా పంచాయతీ అధి కారి బి.వి.నాగసాయికుమార్ అన్నారు. గుంటూరు రురల్ మండలం వెంగళాయపాలెం గ్రామ పంచాయతీలో శుక్ర వారం సంపద తయారీ కేంద్రం వద్ద స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛ దివస్‌లో భాగంగా శుక్రవారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రూరల్ మండలం, మేడికొండూరు మండలంలోని పంచా యతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు, సర్పంచ్‌లు, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఒ నాగసాయి కుమార్ మాట్లాడుతూ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా సక్రమంగా వినియోగించుకుంటే గ్రామాల కు ఆదాయం సృష్టించుకోవచ్చన్నారు. ప్రతి గ్రామంలో ఆదిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వెంగళాయ పాలెం సర్పంచ్ నల్లపాటి లలితకుమారి, ఎంపిడిఒ బండి శ్రీనివాసరావు, డిపిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ ఎస్.పద్మారాణి, గుంటూరు విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు, మేడికొం డూరు విస్తరణాధికారి, ఇంచార్జి ఎంపీడీఓ పూర్ణ శంకర రావు పాల్గొన్నారు. అనంతరం గ్రామములో సేకరించిన తడి వ్యర్థాల ద్వార సంపద తయారీ కేంద్రం వద్ద తయారు చేసిన వర్మి కంపోస్ట్‌ను ఈ సందర్భంగా 244 కేజీలు, కేజీ రూ.10ల చొప్పున విక్రయించారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న రాజారావు

## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షునిగా పేరం

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ గుంటూరు జిల్లా అధ్యక్షునిగా మంగళగిరి పట్టణానికి చెందిన పేరం శ్రీనివాసరావును నియమిస్తూ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళగిరిలో శుక్రవారం బుల్లా, శ్రీనివాసరావుకు నియామక పత్రం అందజేశారు. పేరం ప్రస్తుతం టీడీపీ నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగు తున్నారు. అనంతరం రాజారావు మాట్లాడుతూ నూతనం గా నియమితులైన శ్రీనివాసరావు జిల్లా కమిటీతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీలకు అందేలా కృషి చేయాలన్నారు.

## 'అరవింద'లో ఘనంగా ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ డే


ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి అరవింద స్కూల్లో శుక్రవారం 3-6 సంవత్సరాల వయసు పిల్లలకు క్రీడోత్సవం నిర్వహించారు. ఈ క్రీడోత్సవానికి ఎన్నారై మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అమృత అతిథిగా విచ్చేశారు. నర్సరీ, ఎల్‌కెజి, యూకేజీ పిల్లలు టీచర్ల తో కలిసి రకరకాల డ్రిల్స్, విన్యాసాలు, ఆటలతో తల్లిదండ్రుల అభినందనలు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ అమృత మాట్లాడుతూ పిల్లలకు ఊబకాయం రాకుండా ఉండడానికి ఫైబర్, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని ఇవ్వాలనీ, కురుకురేలు, చిప్స్ లాంటివి చిన్నప్పటినుండి పిల్లలకు దూరంగా ఉంచడం మంచిదని తెలిపారు. ఇంట్లో పెద్దలు పిల్లలతో గడపాలని, వారితో ఆడుకోవాలని అన్నారు. స్కూల్లో కనపడే బౌద్ధం, రకరకాల మానసిక రుగ్మతలు దూరంగా ఉండటానికి వారికి పౌష్టికాహారం ఇవ్వాలని తెలి పారు. బాల్యం ఎంతో అద్భుతమనీ, వారికి ఏదైనా నేర్పించా లంటే ఒత్తిళ్ల లేకుండా సహజంగా నేర్చుకునే వాతావరణం ఏర్పరచాల్సిన బాధ్యత అమ్మా,నాన్నలు, టీచర్లు తీసుకోవాలని ప్రిన్సిపల్ ఇంద్రాణి అన్నారు. ప్రధానోపాధ్యా యులు, అనురాధ ప్రీ ప్రైమరీ టీచర్ల నిస్వార్థక కృషి, తల్లి దండ్రుల తోడ్పాటు ఎంతో అవసరమని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

## రోటరీ క్లబ్స్ ఆధ్వర్యంలో బహుముఖ సేవలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న రోటరీ క్లబ్స్ ఇంటర్నేషనల్ పోలియో, విద్య, వైద్యం వంటి సామాజిక సేవా కార్యక్రమాలలో నిరంతరం పని చేస్తుంటాయని రోటరీ క్లబ్స్ ఇంటర్నేషనల్ 3105 మాజీ గవర్నర్ అన్నే ప్రభాకర్ అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో 'రోటరీ వోకేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024-25' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సినీ నటులు జీవ (కొచ్చర్ల దయారత్నం), సర్జన్ డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు, చార్టెడ్ అకౌంటెంట్ పివి మల్లికార్జునరావు, పారిశ్రామికవేత్త దేసు సూర్యప్రకాశరావు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ ఏలూరి నందినిలను ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు గాలి సుబ్బారావు అధ్యక్షతన




వివిధ రంగాల ప్రముఖులను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

జరిగిన సత్కార కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య, పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ వడ్లమాని రవి, అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు, కార్యదర్శి డాక్టర్ పొందూరి శివప్రసాద్, కోశాధికారి టీవి సీతారామయ్య, ఒకేషనల్ అవార్డ్స్ డైరెక్టర్ వెలనాటి కోటేశ్వరరావు, ముప్పాళ్ళ సుబ్బారావు, సీతా రమేష్, కె.శ్రీధర్‌బాబు, ఎల్‌ఐసి ప్రసాద్, పీవీ సత్యనారాయణ, యశ్వంత్ పాల్గొన్నారు.

## ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఛాలెంజ్‌లో కిట్స్ అక్షర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఐఐటీ బాంబేలో నేషనల్ ఎంట్రప్రెన్యూర్షిప్ ఛాలెంజ్ ఫైనల్స్‌లో కిట్స్ అక్షర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు ఘన విజయం సాధించారని కళా శాల చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 1200 కాలేజీలు పాల్గొన్న నేషనల్ ఎంట్రప్రెన్యూర్షిప్ ఛాలెంజ్‌లో కిట్స్ అక్షర్ కాలేజి ఎంట్రప్రెన్యూర్షిప్ సెల్ విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో ఫైనల్స్‌కు అర్హత సాధించారన్నారు. ఈ ఫైనల్స్‌లో పోటీచేసి, టాప్ 20 కాలేజీల జాబితాలో స్థానం సంపాదించడం మా కళాశాల విద్యార్థుల అసాధారణ ప్రతిభకు నిదర్శనమని పేర్కొ న్నారు. అంతే కాకుండా తమ కళాశాల విద్యార్థిని కుమారి యిప్పే హర్షశ్రీ ప్రత్యేకంగా ఫిష్‌ట్యాంక్ పోటీలో పాల్గొని 'బెస్ట్ స్టార్టప్ అవార్డు'ను గెలుచుకుందన్నారు.



అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

## ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు



తమ కళాశాలలోని కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులు సాయి పవర్ అండ్ ఎక్విప్మెంట్స్, క్షైర్ కంపినీల ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలు సాధించారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. కెమికల్ విభాగం నుండి 9 మంది, మెకానికల్ విభాగం నుండి ఇద్దరు విద్యార్థులు రూ.2.4 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించిన మొత్తం 11 మంది విద్యార్థులను శుక్రవారం కళావాల సిబ్బంది అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.



వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

## లలితా హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-గుంటూరు

లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా శుక్రవారం పిట్టలవాని మండలం, అల్లూరి గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌ను రెండు వందల మందికిపైగా గ్రామస్తులు వినియోగించుకున్నారని లలిత హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవశర్మ తెలిపారు. ఈ క్యాంప్‌లో ఉచితంగా బిపి, షుగర్, ఇసిజి, 2డి ఎకో కార్డియోగ్రాం, కార్డియాలజీ కన్సల్టేషన్, యూరాలజీ కన్సల్టేషన్, ఆప్తమాలజీ కన్సల్టేషన్, ఆర్థోపెడిక్ కన్సల్టేషన్ సేవలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి వైద్యనిపుణులు డాక్టర్ భైరపనేని విజయబాబు, యూరాలజీ డాక్టర్ శవరణకుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయికుమార్, ఆర్థోపెడిక్ డాక్టర్ వివేక్, అల్లూరు గ్రామ మాజీ ప్రెసిడెంట్ కమ్మూరు కాశయ్య పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

## భాష్యం బ్లూమ్స్‌లో ఘనంగా కల్చరల్ డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక భాష్యం బ్లూమ్స్ విబిసి క్యాంపస్‌లో హూప్లా పేరిట రెండ్రోజులపాటు కల్చరల్ డే వేడుకలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగశ్రీహరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగశ్రీహరిత మాట్లాడుతూ కృత్రిమ మేధ వేగంగా విస్తరిస్తున్న నేటి సాంకేతిక యుగంలో పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని, తల్లితండ్రులు తమ పిల్లలను ఒక కంట కనిపెడుతూ బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు. భాష్యం బ్లూమ్స్ పూర్వ విద్యార్థి డాక్టర్ సాయిఈశ్వర్ చౌదరి పాల్గొని తన విద్యాభాస్యాన్ని గుర్తు చేసుకున్నారు. భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా భాష్యం విద్యాసంస్థలు కృషిచేస్తున్నాయన్నారు. విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు మాట్లాడుతూ ఆధునిక విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తూ నూతన బోధన పద్ధతుల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ విద్యనందించేందుకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సభకు భాష్యం మెడెక్స్ కళాశాల ప్రిన్సిపాల్ హరిబాబు అధ్యక్షత వహించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. అనంతరం అతిథుల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ ప్రైమరీ క్యాంపస్ ప్రిన్సిపాల్ కవిత, సెకండరీ క్యాంపస్ ప్రిన్సిపాల్ గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరుణాళ్ల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష, పర్యటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహా శివరాత్రి సందర్భంగా భారీ సంఖ్యలో వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కోటప్పకొండపై ప్రసాదం కౌంటర్ల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కోటప్పకొండ ఈఓను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో కోటప్పకొండ తిరునాళ్ల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళికి లోబడి అధికారులు తిరునాళ్ల ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడికక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేసి భక్తులకు అవసరమయ్యే సమాచారం అందించాలని భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలన్నారు. కొండపై మొబైల్ నెట్వర్క్ అందించేందుకు ప్రత్యేకంగా మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్డు, మెట్ల మార్గంలో కోతుల బెడద నివారించి మార్గంతో పాటు కొండ పరిసరాల ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. గ్రామాల నుంచి వచ్చే ప్రభల మార్గంలో హై టెన్షన్ విద్యుత్ తీగలు లేకుండా చూడాలని, కొండపైన అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్.పి కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరె, డీఆర్వో మురళి, కోటప్పకొండ దేవాలయం ఈఓ జిఎవీ శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్.పి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ కోటప్పకొండకు చేరుకుని తిరునాళ్ళ నిర్వహణకు అధికారులకు సూచనలు చేశారు.



కోటప్పకొండపైన ఏర్పాట్లు పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్‌పి

## ప్రచారం సరే.. పనులేవి : మాజీ ఎమ్మెల్యే

26 న జరగనున్న కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వీడాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన 5 ఏళ్లు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తిరునాళ్లకు రెండు నెలల ముందు నుండి అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ, రెవెన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేయడంలో కీలకంగా పని చేశామన్నారు. తిరుణాళ్ళ ఏర్పాట్లపై అధికారులు 2 సమీక్ష సమావేశాలు నిర్వహించిన్నప్పటికీ నిర్వహణకు సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించ లేదన్నారు. తిరుణాళ్ళకు 20 లక్షల మందికి పైగా భక్తులు తరలి వస్తారని రెండు తెలుగు రాష్ట్రాలలో సమ్మక్క- సారక్క జాతర తర్వాత అతిపెద్ద రెండవ తిరణాళ్ళగా కోటప్పకొండ పేరుగాంచిందన్నారు. కోటప్పకొండకు వెళ్లే రోడ్లు, లింకు రోడ్ల పనులు చేపట్టలేదన్నారు. అవిశాయపాలెం - గురవాయపాలెం రోడ్డుకు 4 నెలల క్రితం రూ 4 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రచారం చేశారని పనులు మాత్రం మొదలు కాలేదన్నారు. కొండకు ప్రభలు తరలివెళ్లే మార్గాలు సక్రమంగా లేకపోతే ప్రభలు పడిపోయే ప్రమాదం ఉందని అన్ని లింకు రోడ్లను బాగు చేయాలన్నారు.

# మీ మనసు చెప్పింది వినండి

### విజ్ఞాన్ మహోత్సవ్‌లో సందడి చేసిన హీరో విశ్వక్ సేన్



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థిని



ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులందరూ మీ మనసు చెప్పింది మాత్రమే వినండని హీరో, డైరెక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్-2కె 25లో భాగంగా రెండో రోజు 'లైలా' సినిమా యూనిట్ సందడి చేసింది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో, డైరెక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్ విజ్ఞాన్స్ మహోత్సవంలో స్టెప్పులతో అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న సినిమా విడుదల కానుందని, అందరూ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి నిర్మించారని వెల్లడించారు. ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటివరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యంగా ఉంటుందన్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా లియోన్ జేమ్స్ పనిచేశారన్నారు. యూనివర్సిటీ వీసీ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ దేశానికి అమూల్యమైన సంపద యువతేనని, దేశ భవిష్యత్‌ను మార్చగలిగే శక్తి యువతకే ఉందన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడాల్లోనూ రాణించాలన్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందేలను, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు. రెండో రోజు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు సోలో సాంగ్స్, లఘు నాటికలు, రెట్రో డాన్స్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు అలరించాయి. అలాగే మ్యూజిక్, లిటెరరీ, స్పాట్‌లైట్, డాన్స్, డ్రమాటిక్స్ అండ్ ఫిల్మ్ మేకింగ్, ఫ్యాషన్, ఫైన్ ఆర్ట్స్, కల్చరల్స్, థియేటర్ ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న సినీ హీరో విశ్వక్‌సేన్

## హామీలు అమలు చేయాలంటే ఆరోపణలా?

### మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారం కోల్పోయిన తమపై విమర్శలు చేస్తూ కూటమి ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గుంటూరులోని తన నివాసంలోని కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు కూటమి నేతలు అసత్యాలు చెప్పారని ఇచ్చిన హామీలు అమలు చేయమంటే జగన్‌పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. కూటమి పాలన లో రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడానికి వెనుకాడని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు కుంటిసాకులు చెబుతుందన్నారు. వైసిపి హయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ కొనసాగిస్తామని, సూపర్ సిక్స్ అమలు చేస్తామని, ఉమ్మడి మేనిఫెస్టో అమలు చేస్తామని ఇలా ఎన్నో హామీలు ఇచ్చిన నాయకులు ఇప్పుడు ఏమయ్యారని ప్రశ్నించారు. 2019లో కూడా చంద్రబాబు అప్పులు కుప్పతోనే రాష్ట్ర ఖజానను వైసిపి ప్రభుత్వానికి అప్పగిస్తే తాము సమర్ధవంతంగా ఇచ్చిన హామీల మేరకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించామన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ఏం చేయాలో తెలియడం లేదని తన డొల్లతనాన్ని బయటపెట్టుకుంటున్నారని ధ్వజమెత్తారు.